## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:108 | శుక్రవారం నవంబర్ 14 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పరారీలో కశ్మీర్ వైద్యుడు..

## ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించిన పోలీసులు

**దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనతో ముడిపడి ఉన్న ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.**



- ఈ టెర్రర్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న జమ్మూకశ్మీర్‌లోని కాజీగుండ్‌కు చెందిన డా. ముజఫ్ఫర్‌పై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్‌పోల్ ను ఆశ్రయించారు.
- ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మందిని అరెస్టు చేశారు.
- రెడ్ కార్నర్ నోటీసులకు కోరిన డా. ముజఫ్ఫర్, అరెస్టయిన డా. ఆదిల్ సోదరుడు.
- 2021లో డా. ముజమ్మిల్, డా. ఉమర్ నబీ తదితరులతో కూడిన వైద్యుల బృందంలో ముజఫ్ఫర్ కూడా ఉన్నాడు. వీరు తుర్కియేలో 21 రోజులు ఉన్నారు.



2లో

## దిల్లీ పేలుడు..

### కారులో లభించిన డీఎన్ఏ డాక్టర్ ఉమర్ నబీదే..!



దిల్లీ ఎర్రకోట వద్ద పేలుడు కు సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ పేలుడుకు కారణమైన కారులో లభించిన నమూనాలతో డాక్టర్ ఉమర్ నబీ డీఎన్ఏ మ్యాచ్ అయినట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ ల్యాబ్ ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఎర్రకోట వద్ద పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించిన సంగతి తెలిసిందే. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న ఉమర్ కూడా ప్రాణాలు కోల్పోయి ఉంటాడని అధికారులు అనుమానించారు. ఈ క్రమంలోనే పుల్వామాలోని అతడి కుటుంబసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. పేజి 2లో

## స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

విజయవాడ: ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల విడుదలపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు, కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

## విజయవాడలో నడి రోడ్డుపై మహిళ దారుణ హత్య



2లో



# రూ.82వేల కోట్ల పెట్టుబడి..

## ఏపీ ప్రభుత్వంతో రెన్యూ పవర్ సంస్థ ఎంవోయూ

- **పెద్ద పెట్టుబడికి ఎంఓయూ: ఏపీ ప్రభుత్వంతో రెన్యూ పవర్ సంస్థ రూ.82 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది.**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ ఎంఓయూలు జరిగాయి.**
- **విశాఖ భాగస్వామ్య సదస్సు కంటే ముందే ఈ ఒప్పందాలు జరగడం విశేషం.**



విశాఖపట్నం: విశాఖ భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే ఏపీ ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఎంవోయూలు చేసుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇందులో భాగంగా.. ఇంధనరంగంలో రెన్యూ పవర్ సంస్థ రూ.82వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూలు కుదుర్చుకుంది.

ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా...గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ సంస్థ ముందుకొచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నట్టు రెన్యూ పవర్ సంస్థ తెలిపింది. ఒప్పందంలో భాగంగా 6 GW PV ఇంగోట్-వేఫర్ ప్లాంట్, 2 GW పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 KTPA గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 GW హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రెన్యూ పవర్ అంగీకారం తెలిపింది.

## జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు..

### 10 రౌండ్లలో కౌంటింగ్: ఆర్వీ కర్ణన్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు.



2లో

## మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

- మంత్రి కొండా సురేఖ పై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు.



2లో

## ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలి:



హైదరాబాద్: ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2లో

# వైకాపా నేత పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణ..

## వీడియో విడుదల చేసిన పవన్





అమరావతి: చిత్తూరు జిల్లాలో వైకాపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , కుటుంబసభ్యుల అటవీ భూముల ఆక్రమణలపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వీడియో విడుదల చేశారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో ఏరియల్ సర్వే నిర్వహించిన సమయంలో పవన్ వీడియోలు తీశారు. మంగళంపేట అటవీ భూముల్లో 76.74 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులను కూడా తారుమారు చేశారన్నారు. విజిలెన్స్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను పవన్ ఆదేశించారు.

## విశాఖలో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ



విశాఖపట్నం: విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. పేజి 2లో

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం నవంబర్ 14 2025

## ఉగ్ర కుట్రలో కొత్త విషయాలు..

# ఎవరీ అఫీరా బీబీ?



దిల్లీ ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనలో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో కీలకంగా ఉన్న షాహీన్ సయీద్‌కు జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబీకులతో సంబంధాలున్నట్లు తేలింది. జైషే కమాండర్, పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూక్ భార్య అఫీరా బీబీతో షాహీన్ టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

### ఎవరీ అఫీరా బీబీ?

జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ మేనల్లుడు ఉమర్ ఫరూక్. 2019లో 40 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని పొట్టనపెట్టుకున్న పుల్వామా దాడికి సూత్రధారి. జైషే కమాండర్‌గా ఉన్న ఇతడిని పుల్వామా దాడి తర్వాత భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఇతడి భార్య అఫీరా బీబీ. జైషే కొత్తగా ప్రారంభించిన మహిళా విభాగం జమాత్-ఉల్-మొమినాత్‌లో కీలక వ్యక్తి. ఎర్రకోట వద్ద దాడికి కొన్ని వారాల క్రితమే ఈ విభాగంలోని అడ్వైజరీ కౌన్సిల్‌లో ఆమె చేరినట్లు తెలిసింది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్‌తో కలిసి పనిచేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాందహార్ (1999) హైజాక్ మాస్టర్‌మైండ్ యూసఫ్ అజార్ భార్యే ఈ సాదియా.

### మహిళా బ్రిగేడ్‌లో కీలకం..

భారత్ ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ (%ాజూవతీఝఅశీఅ ాఱఅఅఎశీశీ%)లో జైషే మహ్మద్ ప్రధాన కేంద్రం ధ్వంసమైన విషయం తెలిసిందే. ఆ సంస్థ చీఫ్ మసూద్ కుటుంబం కూడా ఛిన్నాభిన్నమైంది. ఈ క్రమంలో జైషే మహిళా బ్రిగేడ్ల ఏర్పాటుకు ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఇందులో జమాత్ ఉల్ మొమినాత్ విభాగానికి మసూద్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహిస్తోంది. ఇందులో షాహీన్‌కు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. భారత్‌లో మహిళా విభాగాలు స్థాపించి, వారి నియామకాలు చేపట్టడం వంటి కార్యకలాపాలను ఈమె నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి.

## జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు..

## 10 రౌండ్లలో కౌంటింగ్: ఆర్వీ కర్ణన్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

"శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశాం. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తాం. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాం"అని చెప్పారు.

ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విజయవాడలో నడి రోడ్డుపై మహిళ దారుణ హత్య

మొదటి పేజీ తరువాయి

సూర్యారావుపేట: విజయవాడలో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భార్యను.. భర్తే నడిరోడ్డుపై గొంతుకోసి హత్య చేశాడు. మృతురాలిని విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న సరస్వతిగా గుర్తించారు. ప్రాథమిక వివరాల ప్రకారం.. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు గత కొన్నాళ్లుగా విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమెపై కోపం పెంచుకున్న భర్త.. నడిరోడ్డుపై ఆమెను హత్య చేశాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలి:

మొదటి పేజీ తరువాయి

కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ పై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న ఎక్స్‌లో పోస్టు చేశారు. "నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా" అని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

# పరారీలో కశ్మీర్ వైద్యుడు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన (%ణవశ్రీష్ట్రఱ దీశ్రీఖర%)తో ముడిపడి ఉన్న ఫరీదాబాద్ ఉగ్ర నెట్‌వర్క్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే టెర్రర్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న, జమ్మూకశ్మీర్‌లోని కాజీగుండ్‌కు చెందిన డా.ముజఫ్ఫర్‌పై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని ఇంటర్‌పోల్ (%×చీఏజు=ూూ%)ను ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు వైద్యులు సహా ఎనిమిది మంది అరెస్టయ్యారు. వారిలో డా.ఆదిల్ ఒకడు. అతడి సోదరుడే డా.ముజఫ్ఫర్.

నిందితులను విచారిస్తున్న క్రమంలో ముజఫ్ఫర్ పేరు బయటకు వచ్చింది. 2021లో తుర్కియేను సందర్శించిన డా.ముజమ్మిల్, డా.ఉమర్ నబీ తదితర వైద్యుల బృందంలో ఇతడు కూడా ఉన్నట్లు నిందితులు తెలిపారు. ఈ బృందం తుర్కియేలో 21 రోజుల పాటు ఉంది. ఎర్రకోట వద్ద పేలుడుకు కారణమైన కారును డా.ఉమర్ నబీనే నడుపుతున్నట్లు సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. డీఎన్ఏ నమూనాలూ మ్యాచ్ అయినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

ముజఫ్ఫర్ పేరు బయటకు రాగానే అతడి ఆచూకీ కోసం పోలీసులు యత్నించారు. కానీ, ఆగస్టులోనే దుబాయికి పారిపోయినట్లు గుర్తించారు. ప్రస్తుతం అఫ్గానిస్థాన్‌లో తలదాచుకున్నట్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అతడిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయాలని 'ఇంటర్‌పోల్'ను కోరారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో తుర్కియే పేరు బయటకు రావడాన్ని ఆ దేశం ఖండించింది. భారత్‌ను లేదా మరే ఇతర దేశాన్ని లక్ష్యంగా చేసుకుని తమ దేశం ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతోందనే వార్తలను తప్పుడు, నిరాధార ఆరోపణలుగా పేర్కొంది.

# దిల్లీ పేలుడు..

## కారులో లభించిన డీఎన్ఏ డాక్టర్ ఉమర్ నబీదే..!

మొదటి పేజీ తరువాయి

తాజాగా కారు నుంచి లభ్యమైన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు తెలుస్తోంది. దీంతో పేలుడు జరిగే సమయానికి అతడు వాహనంలోనే ఉన్నాడని అధికారులు నిర్ధరించినట్లు సమాచారం.

### అసలు గురి ఎర్రకోట!

ఈ విషయాన్ని దిల్లీ పోలీసులు కూడా ధ్రువీకరించారు. ఈ పేలుడు జరిపిన వ్యక్తి డాక్టర్ ఉమర్ ఉన్ నబీ అని డీఎన్ఏ పరీక్షలో నిర్ధరణ అయ్యిందన్నారు. అతడి తల్లి నుంచి తీసుకున్న నమూనాలతో ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేలుడు తర్వాత అతడి కాలు స్టీరింగ్ వీలు, యాక్సిలేటర్ మధ్య ఇరుక్కుపోయినట్లు వెల్లడించారు.

సోమవారం దిల్లీలోని ఎర్రకోట వద్ద ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. ఇంకా అనేకమంది గాయపడ్డారు. హ్యుందాయ్ ఐ20 కారులో ఈ పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ కారు నడిపింది డాక్టర్ ఉమర్ అని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ధ్రువీకరించారు. ఇతడికి ఇటీవల వెలుగులోకి వచ్చిన ఫరీదాబాద్ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు నిఘా వర్గాలు గుర్తించారు. ఈ మాడ్యూల్‌కు సంబంధించిన కీలక విషయాలను కూడా అధికారులు రాబట్టారు. దీనిపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

### పేలుడుకు కొన్ని గంటల ముందు మసీదుకు..

ఇదిలాఉండగా.. పేలుడుకు కొన్ని గంటల ముందు రాజధానిలో ఓ మసీదుకు ఉమర్ వెళ్లినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటలకు ఎర్రకోట వైపునకు వెళ్లే ముందు రాంలీలా మైదాన్ సమీపంలో ఫైజ్-ఎ-ఇలాహి మసీదుకు వెళ్లినట్లు గుర్తించారు. ఉమర్ 10 నిమిషాలకు పైగా అక్కడే ఉన్నట్లు తెలుస్తోంది.

## విశాఖలో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ

మొదటి పేజీ తరువాయి

ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైరెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైరెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్స్‌లెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటీఓ సేవల డెలివరీ కార్యకలాపాలను ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ చేపట్టనుంది.

## ఆ టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు నేనే కడతా: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు.

# హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు: సీఎం రేవంత్‌రెడ్డి



రోడ్లకు కొత్త పేర్లు: హైదరాబాద్‌లోని రోడ్లకు నేతల పేర్లకు బదులుగా, ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టే ట్రెండ్‌ను తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు.
హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

దిల్లీ: హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు.

దిల్లీలో జరిగిన అమెరికా -భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఢోకా లేని హైదరాబాద్.. పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని తెలిపారు. తెలంగాణలో పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటు ఉందన్నారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీల ప్రభుత్వాలు సారథ్యం వహించినప్పటికీ.. పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారంగా నిలిచిందని సీఎం తెలిపారు. జీసీసీలకు గమ్యస్థానమైన హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల తరహాలతో హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం.. సిస్కో మాజీ సీఈవో జాన్ ఛాంబర్స్ తదితర అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సిపిఐ

### సిపిఐ రాష్ట్ర జాతను జయప్రదం చేయండి

### సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

జనసముద్రం న్యూస్ 13 నవంబర్ ఎల్కతుర్తి





ఎల్కతుర్తి మండలం కేంద్రంలో శనిగరపు రాజకుమార్ అధ్యక్షతన.. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి,కమలాపూర్, హసన్పర్తి సిపిఐ మండలాల ముఖ్య సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి హాజరై మాట్లాడుతూ భారతదేశ గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలిత గర్జించిన పార్టీ సిపిఐ అని ఆంగ్లేయులకు వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన సిపిఐ పార్టీని నిషేధించింది కాన్పూర్ మీరట్ పెషవర్ లాహెూర్ తదితర కుట్ర కేసులను బనాయించి నాయకులను కార్యకర్తలను జైలలో పెట్టి నిర్బంధించి కూడా స్వాతంత్రం వచ్చే వరకు అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని నాటి నుండి నేటి వరకు వ్యభిచారికి బానిసత్వానికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, పెట్టుబడుదారి కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మికులకు కర్షకులకు పేదలకు అండగా నిలిచి విద్య వైద్యం కూడు నీడ అందాలని నినదించిన పార్టీ సిపిఐ ఎన్నో విజయాలు సాధించిన ఆదరించాలని చరిత్రను ప్రజలకు అందించాలని కులాలకు, మతాలకు అతీతంగా మతోన్మాదులకు వ్యతిరేకంగా భారతదేశంలో అందరూ సమానంగా బతకాలని కోరిన పార్టీ సిపిఐ అని తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల గడిలను పడగొట్టి 10 లక్షల ఎకరాలను పేదలకు పంచింది 3000 గ్రామాలను విముక్తి చేసి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను రక్త తర్పరం చేసిన చరిత్ర ప్రపంచ చరిత్ర కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఈ ప్రాంతంలో మరువలేనిది 18 సంవత్సరాల నిండిన యువతకు ఓటు హక్కు కోసం ఉద్యమం నడిపినది సిపిఐ పార్టీ బ్యాంకులను జాతీయం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని నిరంతర ఉద్యమాలు చేస్తున్నారు.2014 ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అందిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 100 రోజులలో నిత్యవసర ధరలు తగ్గిస్తామని రైతులను రెట్టింపుఆదాయాన్ని అందిస్తామని చెప్పి తుంగలో తొక్కిందని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటుకు పెట్టుబడిద కార్పోరేట్స్ శక్తులకు కొమ్ముకాస్తూ ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాజ్యాంగాన్ని ద్వసం చేస్తూ రాజ్యాంగంను కాపాడు కోసం భోజనం చేతలను చూస్తూ కార్యకర్తలు కృషి చేయాలని, కోరారు.సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఈనెల 18,19 జిల్లాలో కొనసాగే సిపిఐ రాష్ట్ర బస్సు జాతకు,సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కలవేని శంకర్ నాయకులు మార్పాక అనిల్ కుమార్,మణికంఠ రెడ్డి తదితరులుఈ జాతకు నాయకత్వం వేస్తున్నారు కావున అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు,కరే లక్ష్మణ్,శంకరప్ప రాజ్ కుమార్,నేదునూరి రాజమౌళి, జక్కు రాజు గౌడ్,మంచాల రమాదేవి,నకిర్త ఓదెలు,నెట్టెం నారాయణ,మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి,మోతే లింగారెడ్డి,ఆదరి రమేష్, నిమ్మల మనోహర్,మంద్రి విజయ్,గడ్డం రాజనర్సు, చంద్రమౌళి, ముండయ్య, గడ్డం లలిత,బొంత మల్లన్న, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి - మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జగిత్యాల నవంబర్ 13 జన సముద్రం జిల్లా ప్రతినిధి






జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని రాష్ట్ర సంక్షేమ, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంత్రి మాట్లాడుతూ ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్‌లు,తూకం యంత్రాలు, శుద్ధి యంత్రాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. జిల్లాకు అవసరమైన ఆధునిక శుద్ధి యంత్రాల ఏర్పాటు చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు.క్లస్టర్ అధికారులందరూ తాము కేటాయించుకున్న కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ సందర్శించి, ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోళ్లు జరగాలని, నిర్వాహకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని మంత్రి సూచించారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేయాలని, తేమ శాతం లేదా రంగు మారిందని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పెండింగ్ బిల్లులు మంజూరయ్యేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ధాన్యం రవాణాలో ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తగు జాగ్రత్తలు వహించాలని, నిబంధనలకు లోబడి రవాణా జరగాలని సూచించారు.సొసైటీ చైర్మన్‌ల పదవీకాలం ప్రభుత్వం పొడిగించినందున బాధ్యతతో వ్యవహరించి కొనుగోళ్లలో పూర్తి సహకారం అందించాలన్నారు.జిల్లా మంత్రిగా అందరికీ అందుబాటులో ఉంటాను. అధికారులు, మిల్లర్లు, నిర్వాహకులు, రవాణా కాంట్రాక్టర్లు సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు విజయవంతం చేయాలి అని మంత్రి పేర్కొన్నారు.మరిన్ని 15 రోజుల్లో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, అంతలోపు ఎదురైన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్క్‌ఫెడ్ అధికారులతో చర్చించి మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న స్తానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బీఎస్ లత,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ రాజాగౌడ్,జిల్లా అధికారులు రైస్ మిల్ అసోసియేషన్,ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్, పాక్స్ చైర్మన్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల ఐకెపి కేంద్రాలు తనకి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

జనసముద్రం న్యూస్ 13 నవంబర్ ఎల్కతుర్తి





ఎల్కతుర్తి మండలం సూరారం,ఎల్కతుర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సూరారంలోని ధాన్యం కొనుగోలు సెంటర్లో నిర్వాహకుల పనితీరు, వసతులు సరిగా లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం

హనుమకొండ: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులు, సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు.

గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం, ఎల్కతుర్తి లోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సూరారం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడంపై నిర్వాహకుల పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, కనీస సౌకర్యాలను ఎందుకు కల్పించలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. ఎల్కతుర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరి ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన తర్వాతనే సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గన్నీ సంచులు సరిపోను దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండాలని, గన్ని సంచుల అవసరం మేరకు ఏపీవోకు సమాచారం అందించి ఇండెంట్ పెట్టించాలన్నారు. ప్రతి దాన్యం కొనుగోలు వద్ద తప్పనిసరిగా ధాన్యానికి సంబంధించిన కనీసం మద్దతు ధర, తేమశాతం, తదితర వివరాలు తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఆ బ్యానర్ లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అంశాలపై ఇబ్బందులు ఫిర్యాదుల కోసం రైతులకు ఉపయోగపడే విధంగా కంట్రోల్ రూమ్ నంబర్ ను ఉంచాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీరు, నీడ సౌకర్యాలు ఉండాలని, గన్ని సంచులను భద్ర పరచుకోవడానికి గది ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని వర్షాల నుండి కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని క్లీన్ చేసుకునేలా సౌకర్యం ఉండాలన్నారు. రైతులు ధాన్యం తరలింపును సొంత ఖర్చులతో చేయవద్దని, ధాన్యం కాంట పూర్తి కాగానే ప్యాడి ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, స్థానిక తహసిల్దార్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల నవంబర్ 13 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి,వార్డు లో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, డిఈ ఆనంద్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్,మెప్మ ఎ ఈ శ్రీనివాస్,ఎ ఈ అనిల్ శరన్,టీపీబి ఓ ఎస్ శ్రీకర్, టీయంసి రజిత, నాయకులు డిష్ జగన్,కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రావు,పంబల రాము, కూతురు రాజేష్,దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,కూతురు శేఖర్,

లింగారెడ్డి,కోటేశ్వర రావు,ఏనుగుల రాజు, అభి శ్రీనివాస్,కుసరి రాజు,గాదె కార్తీక్,కుసరి రవి,ఏనుగుల రవి,సాగర్,రాజు,శేఖర్,మల్లయ్య, పాపయ్య,సంకే మహేష్, రహీం ,మున్సిపల్ అధికారులు వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు మంజూరు చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్

జన సముద్రం న్యూస్ 13 నవంబర్ బిజినపల్లి మండలం

### బిజినపల్లి మండల కేంద్రంలో




దాదాపు పది సంవత్సరాల నుండి వృద్ధప్య వితంతు వికలాంగ పింఛన్లు మంజూరు కావడం లేదని ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి పింఛన్లు మంజూరు కాక వృద్ధులు వికలాంగులు వితంతువులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా 4000 రూపాయల పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిందని నేటికీ రెండు సంవత్సరాలైనా అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు కొన్ని సందర్భాలలో ఈ పింఛన్ డబ్బులే ఆసరాగా ఉంటున్నాయని అన్నారు ప్రభుత్వం రోజులు గడుపుతుంది తప్ప ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బోనాసి శుభాకార్, కేశ చంద్రశేఖర్, పులి రాజు, శ్రీశైలం రమేష్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## మధిర తేళ్ల వసంతయ్య మెమోరియల్ స్కూల్ క్రీడాప్రాంగణంలో ప్రధమ చికిత్స కేంద్రం

### విద్యార్థినిలకు ఆరోగ్య సూత్రాల బోధన

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 13:







గురువారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారిణి (జిల్లా అడిషనల్ కలెక్టర్ )డాక్టర్ శ్రీజ సూచనల మేరకు జిల్లా స్థాయి ఆటల పోటీలు జరిగే మధిర టీవీఎం స్కూల్ నందు పీహెచ్ సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది ద్వారా ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి విద్యార్థులకు చిరువ్యాదులకు చికిత్స చేసి ఆరోగ్య సూత్రాలు బోధించారు

అదే విధంగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాల బాలికలకు పలు ఆరోగ్య రక్షణ కార్యక్రమాలపై సంపూర్ణముగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి

వై ప్రభాకర్, మధిర –1పల్లె దవఖాన వైద్యురాలు డాక్టర్ హేమలత, క్రీడల కన్వీనర్ పాటశాల పి డి ,చిన్ని విజయ్ రాజు, పి ఇ టి లు, పి డి లు మరియు గర్ల్స్ హైస్కూల్ కార్యక్రమంలో హెచ్ ఎమ్ హైమావతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు హెచ్ఎస్ లు, సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య ఎఎన్ఎమ్ లు వై లక్ష్మి ,జె విజయలక్ష్మి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ను లబ్ధిదారులకు కేటాయించండి

## -ఎంపీ రఘునందన్ రావు

జనసముద్రం న్యూస్ కోహెడ నవంబర్ 13:

(కోహెడ ప్రసాదరావు)

జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు పడక గదులను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు.

గురువారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు , పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ(దిశా) సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ, గత దిశా సమావేశానికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్, గత ఎంపీల కాలంలో మంజూరైన నిధుల వివరాలు సమర్పించాలని, ఇప్పటికే 17వ లోకసభ పెండింగ్ బకాయిలు చెల్లించడం జరుగుతుందని, 16వ లోకసభ కు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించినట్లయితే పార్లమెంట్లో మాట్లాడి వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. దుబ్బాక నియోజక వర్గంలో 998 రెండు పడక గదుల ఇళ్లు కట్టి ఉన్నాయని, 600 మంది లబ్ధిదారుల ఇళ్లు మంజూరు చేయగా, మిగిలిన ఇళ్లలో ఉంటున్న వారిలో అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 11201శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, మొదటి విడతలో 10300 ఇళ్లకు నిర్మాణ స్థాయిలవారీగా నిధులు మంజూరయ్యాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖలో 2025 ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల చొప్పున 75 అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యాయనీ, సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అందులో స్థలం సమస్యలు ఉన్నవాటిని కలెక్టర్ పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు 37 గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కాగా అందులో 18 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలుపగా, జిల్లాలో 50 సంవత్సరాలు పూర్తయిన మరియు ఇంకా పూర్తిగా జిపి భవనాలు లేని గ్రామాల వివరాలను, పెండింగ్ ఎంపి లాండ్ వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపి లాండ్ నిధులతో ఎక్కడ పనులు




మంజూరు అయ్యాయో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2019-20 నుండి మంజూరై పెండింగ్ లో ఉన్న లోకసభ పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలాచూడాలని, పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు అలసత్వం వహించకుండా హెచ్చరించి పనులు పూర్తి చేసేలా చూడాలని యంపి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్కూల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారుల విస్తరణ పనులను రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపట్టాలని, గోసాన్ పల్లి సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు సహకారం అందించాలని, మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని చివరి గ్రామాల వరకు కాలువలు, చెరువుల ద్వారా నీళ్లు అందించాలని, పియం సూర్యఘర్ పథకం దుద్దెడ లో అమలు చేసే ప్రణాళికను త్వరగా చేయాలని, జిల్లాలోని చిన్న, వెనుకబడిన పంచాయితీలు, గ్రామాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో లాంటి పంటలను సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటుగా ములుగు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్న యువ రైతులను అదర్శంగా చూపి మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టూలెట్లను ఏర్పాటు చేయాలని, సందరం క్యాంపు కొరకు వచ్చే బాధితులను సహాయసహకారాలు అందించాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతుల ధాన్యం లోడును దించుకోవడంలో మిల్లర్లు రైతులను తరుగు పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి వచ్చిందని, ఎలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అలా కాకుండా స్థానికంగా చేప పిల్లల పెంపకం కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని, తద్వారా మత్స్యకారులకు నాణ్యమైన తెలంగాణ చేప పిల్లలను అందించగలమని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, యంసీహెచ్ లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేయని సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారని, వాటిని రికవరీ చేయాలని, రోగులకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా అలాంటి వారెవరు ఆసుపత్రి ఆవరణలో లేకుండా కఠినంగా వ్యవహరించాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గజ్వేల్ ఆసుపత్రి నిధుల వివరాలను అందించాలని ఆదేశించారు. లక్ష పైగా కార్మికులు ఉన్నచోట ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేస్తారని, వారి వివరాలను సమర్పిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి కొరకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ది పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేనేత కార్మికుల కోసం అప్రెల్ పార్క్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాటన్ కొనుగోలులో తేమశాతం చూపుతూ రైతులను మిల్లర్లు ఇబ్బందులు గురిచేయకుండా చూడాలని, మిల్లులోపలికి వచ్చిన లారీలపై కవర్లు కప్పే బాధ్యత మిల్లర్లు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎక్కడ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను యంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయా శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి ఎమ్మార్వో కార్యాలయం దరఖాస్తుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

జనసముద్రం న్యూస్ 13 నవంబర్ ఎల్కతుర్తి





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్ ప్రసాద్ రావు ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. దరఖాస్తుల రిపోర్టు ను కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు,సాదాబైనామా దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ రమేష్, తదితరులు ఉన్నారు.

## హైదరాబాదులో బౌల అంతస్తులు బంగ్లాలు పట్టించుకోని అధికారులు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి నవంబర్ 14





కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ ఆస్తులకు గండి కొడుతున్న బిల్డర్లు రోజురోజుకు పుట్టగొడుగుల వెలుస్తున్న బహుళ అంతస్తులు బంగ్లాలు పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు అనుమతులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్న వైనం అనుమతులు లేకపోయినా దర్జాగా బిల్డింగులు కడుతున్న బిల్డర్లు కనీసం సెట్ బ్లాకులు కూడా వదలకుండా ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా రెచ్చిపోతున్న బిల్డర్లు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ అధికార యంత్రాంగం మరికొన్నిచోట్ల నాలల పక్కన చెరువుల పక్కన బఫర్ జోన్లలో బడా బంగ్లాలు వెలుస్తున్న చూసి చూడనట్టుగా గ్రేటర్ లో చెరువులను బాగు చేస్తున్న హైడ్రా సంస్థ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుంది మున్సిపల్ అండ మాకు ఉండంగా తగ్గేదే లేదంటున్న బిల్డర్లు కూకట్పల్లి పరిసర ప్రాంతాలలో బడాబడా బంగ్లాలు వెలుస్తున్న పట్టించుకోని అధికారుల. గ్రేటర్ మున్సిపల్ నిర్లక్ష్యం వల్ల బిల్డర్లు రెచ్చిపోయి బౌల అంతస్తుల బంగ్లాలు కడుతున్న చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు.

## యువజన ఉత్సవాల పోస్టర్ విడుదల

### పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ హైమావతి

జనసముద్రం న్యూస్, కోహెడ, నవంబర్ 13:

( కోహెడ ప్రసాదరావు)




ఈనెల 18వ తేదీన సిద్దిపేట పట్టణంలోని విపంచి కళా నిలయంలో నిర్వహించనున్న యువజన ఉత్సవాల పోస్టర్లను గురువారం విడుదల చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి తో కలిసి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆవిష్కరించారు. జిల్లాలో యువజన ఉత్సవాల వివరాలను ఆ పోస్టర్లో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా క్రీడలు యువజన అధికారి వెంకట నరసయ్య, జిల్లా అధికారులు తదితరులు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.13)

జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుండెబోయిన మల్లేష్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ మరియు పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయుల్లో దేశభక్తి, స్ఫూర్తిని కలిగించే గేయం"వందేమాతరం "

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 13

స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం 150 ఏళ్ళ పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కోసం ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో వందేమాతరం గేయాలపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి



మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7, 1875 న బంకించంద్ర సెటర్జీ రచించారన్నారు. ప్రధానంగా ఈ గీతం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, భారతీయుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తి , దేశభక్తి నీ రగిల్చిందన్నారు . అలాంటి గొప్పనైన వందేమాతరం దేశ జాతీయ గేయం అయిందన్నారు. 150వ వార్షిక వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఈనెల నవంబర్ 26 వరకు జిల్లా లోని అన్ని మండలాల్లో వందేమాతరం గేయాన్ని ఆలపించడానికి, వేడుకలను ఘనంగా నిర్వహించడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగుతున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది పొడవునా చేపడుతున్న వందేమాతర కార్యక్రమాలలో బిజెపి



సైతం పాలుపంచుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు, కార్యకర్తలు విద్యార్థులు, యువత వివిధ సంఘ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తేళ్ల వసంతయ్య మెమోరియల్ పాఠశాల లో రెండవ రోజు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు. ..

### విజేతలకు బహుమతులు అందజేత.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 13,

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 17 వాలీబాల్...బాల బాలికల పోటీలు గురువారం మధిర టీ వీ యం పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలో మొత్తం 22 మండలాలకు సంబంధించిన క్రీడాకారులు,480,. హాజరవ్వగా, వ్యాయామ ఉపాధ్యాయులు 90 మంది హాజరయ్యారు . గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు విజేతలకు



అందించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ క్రీడల్లో 1000 మంది క్రీడాకారులు, 200 మంది అధికారులు పాల్గొన్నారు. బాలికలు మొదటి బహుమతి ఖమ్మం రూరల్ మండలం గెలుపొందిగా.. రెండవ బహుమతి కల్లూరు మండలం విజేతగా నిలిచింది. మూడో బహుమతి ఖమ్మం సౌత్ గెలుపొందారు. కార్యక్రమంలో కమిషనర్ సంపత్ కుమార్, తాసిల్దారు రాంబాబు, ఎస్ జి ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ యాస రామారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై. చిన్ని, ఆదర్శ్ కుమార్, వీర రాఘవయ్య, సిఐ, రమేష్, ఎంఈఓ ప్రభాకర్, సత్తిబాబు, జిల్లా ఎక్సైజ్ అధికారి నాగేందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ, రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి, జి.శ్యాంబాబు, పవన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ఫిజికల్ డైరెక్టర్స్ మారాబత్తుల జమలయ్య, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, వేణుగోపాల్, మాధవరావు, నరసింహారావు, సునీల్, అపర్ణ, జి. సత్యనారాయణరెడ్డి, ఎం. నాగేశ్వరరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కోరిన సమాచారాన్ని వాట్సాప్ లో పంపిన జూలపల్లి మండల నాయబ్ తహశీల్దార్ అనిల్

### స.హ. చట్టం పై నిర్లక్ష్యమా...? ఆర్టిఐ చట్టానికి ఇదేనా ప్రాధాన్యత...? జూలపల్లి మండల ప్రజలు వాట్సాప్ చేస్తే ఫిర్యాదులు తీసుకుంటారా? స.హ. చట్టం కార్యకర్త సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ

జనసముద్రం న్యూస్ : నవంబర్ 13 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )






సమాచార హక్కు చట్టం 2005 కు సంబంధించి చట్టంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఏ ప్రభుత్వ కార్యాలయంలో ఏ ప్రభుత్వం ఉద్యోగి పౌర సమాచార అధికారి ఇవ్వని విధంగా స.హ. చట్టం దరఖాస్తు పై వాట్సప్ ద్వారా సమాచారాన్ని పంపించిన గొప్పతనం ? జూలపల్లి మండల తాహశీల్దార్ కార్యాలయంలోని నాయబ్ తాహశీల్దార్ అనిల్ కు దక్కింది. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో డివిజన్ పరిధిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా వారికి ఇచ్చిన ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమాచారం కొరకై ఆర్టిఐ దరఖాస్తు చేయగా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం సిబ్బంది డివిజన్ పరిధిలోని సమస్త తాహశీల్దార్లకు సమాచారం ఇప్పించడం పై లేఖలను పంపించారు. 30 రోజుల గడిచిన సమాచారం పంపించని జూలపల్లి మండల నాయబ్ తహశీల్దార్ అనిల్ , అప్పీలు పై విచారణ నోటీస్ అందగానే తేదీ 13 నవంబర్ గురువారం రోజు ఉదయం 11.47 నిమిషాలకు వాట్సప్ 95738 21269 సెల్ నెంబర్ ద్వారా స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ వాట్సప్ సెల్ నెంబర్ 9493874241 కు సమాచారం లేఖను వాట్సప్ చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 జూలపల్లి మండల నాయబ్ తహశీల్దార్ అనిల్ కు అవగాహన లేదా ? అధికార ఉత్తర ప్రత్యుత్తరాల గురించి తెలియదా ? సమాచార హక్కు చట్టానికి ప్రాధాన్యత ఇదేనా ? ఏ ప్రభుత్వ కార్యాలయంలో నైనా ఆర్టిఐ దరఖాస్తు చేస్తే రిజిస్టర్ పోస్టు ద్వారా సమాచారం పంపిస్తారు ఇలా వాట్సాప్ ద్వారా మెసేజ్ ఎవరు చేయరు జూలపల్లి మండల ప్రజలు వాట్సాప్ ద్వారా భూమి సమస్యల పై మెసేజ్ చేస్తే తహసిల్దార్ కార్యాలయంలో పనులు చేస్తారా ? అంటూ అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇకనైనా స.హ చట్టం దరఖాస్తులపై రిజిస్టర్ ఇన్వార్డ్ అవుట్వార్డ్ ఏర్పాటు చేసి నిర్ణీత సమయంలో సమాచారం ఇవ్వాలని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామాలలో పేరుకపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.13)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-





గత 20 నెలలుగా గ్రామాలలో సర్పంచ్,పాలకమండలి లేకపోవడంతో అనేక సమస్యలు పేరుకుపోయి వాటిని పరిష్కరించే నాధుడే లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము గ్రామాలు నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తగిన నిధులు కేటాయించి పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.గురువారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం,చీమలకొండూరు గ్రామాలలో సిపిఎం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల పాలకమండలిలు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు మాత్రం పరిష్కరము కావడం లేదని అన్నారు.గ్రామాలలో ప్రధానంగా మురికి కాలువలు, వీదిలైట్లు,రోడ్లు లాంటి మౌలిక వసతులు కూడా పరిష్కారం చేసే పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు లేరని అన్నారు.కార్యదర్శులను సమస్యలు పరిష్కారం చేయమంటే డబ్బులు లేవని చెప్పడం తప్ప,పనులు చేసే పరిస్థితులలో వారు లేరని తెలిపారు.ప్రభుత్వము అనేక వాగ్దానాలు ప్రజలకు ఇచ్చిన వాటిని అమలు చేసేకాడ విఫలమైందని విమర్శించారు.ఇంకా గ్రామాలలో ఇండ్లు,ఇళ్ల స్థలాలు,పెన్షన్స్ లాంటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వం ఇస్తానన్న ఫ్రీ కరెంటు కూడా అందరికీ అందడం లేదని తెలిపారు.ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామంలో ప్రజలు ఎవరికి చెప్పాలనో తెలియడం లేదని అన్నారు.ప్రత్యేక పరిపాలన అధికారులు మూడు నెలలైనా గ్రామాలను పర్యటించే పరిస్థితి లేదని సమస్యలను తెలుసుకునే పరిస్థితి లేదని,వాటిని పరిష్కరించే పరిస్థితి లేదని విమర్శించారు.ఇప్పటికైనా వెంటనే ఎన్నికలు నిర్వహించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో పేరుకపోయినా మౌలిక సమస్యలను పరిష్కరించాలని నర్సింహ డిమాండ్ చేశారు.సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వే ఆధారంగా వచ్చిన సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,మాజీ మండల కార్యదర్శి డా" బొల్లెపల్లి కుమార్,మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,కొండపురం యాదగిరి,అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,చీమల కొండూరు శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు,ఆయా గ్రామాలకు సంబంధించిన పార్టీ సభ్యులు బొల్లెపల్లి స్వామి,వెంకటస్వామి,బొల్లెపల్లి పరమేష్,గంగాదరి బాన్ ప్రకాష్,నోముల జ్యోతి,రాగుల కిష్టయ్య,రాగిరి మల్లయ్య,పల్లెర్ల లాలయ్య,ములుగు రాములు,ముత్తమ్మ,మాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ 42% రిజర్వేషన్ టు ధర్మ పోరాట దీక్ష:

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,:





తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో, ప్రిన్స్ చౌరస్తా వద్ద,జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రం వద్ద ఉన్న బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేదాక బీసీ ల రిజర్వేషన్ ఉద్యమం ఆపేది లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిపక్షాలను అవసరమైతే ఢిల్లీకి తీసుకెళ్తామని, అవసరమైతే ఢిల్లీలో పెద్ద ఎత్తున పోరాటంతో వేలాది బీసీలను తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు మన బీసీల పోరాటం ఆగొద్దని, దీక్షకు విచ్చేసిన బీసీ కుల సంఘాల నాయకులకు, వివిధ పార్టీల నుండి వచ్చిన బీసీ ప్రతినిధులకు ఆయన, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమమలో , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఓవైసీ చిస్తీ, మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి వెంకటేష్ గౌడ్, హరినాథ్ ,మల్లేష్ కుకుదువు కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి జూకంటి రవి, సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సబన్ కారు వెంకటేష్ , యాదగిరిగుట మండల అధ్యక్షుడు అశోక చారి,దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ మాదిగ, దేవేందర్ మాదిగ,శెట్టి బాలయ్య యాదవ్, అబ్బ గాని వెంకటేష్, పిట్టల బాలరాజ్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, ప్రధాన కార్యదర్శి ధర్పల్లి ప్రవీణ్ కుమార్, గుమడిలి రమేష్, శివకుమార్ రజక, గౌలికార్ కిషన్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు వేముల సత్యనారాయణ, దామోదర్, మేర సంఘం నాయకులు కీర్తి సత్యనారాయణ దొనకొండ సత్యనారాయణ, తదితర బీసీ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# మధిర పట్టణంలోని టీవీయం ఉన్నత పాఠశాలలో రెండో రోజు<br>ప్రారంభమైన అండర్- 17 వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలు



పాల్గొన్న జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి
జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని, క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించి వారి ప్రతిభను ప్రోత్సహించారు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి తో పాటు మధిర ఎక్సైజ్ సీ ఐ రామ్మూర్తి, ఎస్ ఐ, సిబ్బంది మరియు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై చిన్ని. మధిర ఇండోర్ కోచ్ కోచ్ దోర్నాల సునీల్ లు ఉన్నారు

# కనీస సౌకర్యాల్లేవ్....ఇష్టమొచ్చినట్లు రేట్లు పెంచేస్తారా?

### భక్తుల ఇబ్బందులను పట్టించుకోరా? ఆర్జిత సేవా రుసుంను పెంచడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్13



కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవా రుసుంను భారీగా పెంచడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాల్లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, సౌకర్యాల మీద ద్రుష్టి సారించాల్సిన అధికారులు... వాటిని విస్మరించడమే కాకుండా ఆర్జిత సేవా రుసుం పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. గురువారం రోజు ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్ మాట్లాడుతూ కొండగట్టులో ఆర్జిత సేవా రుసుం పెంపుపై అసహనం వ్యక్తం చేశారు. “కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాల్లేవు. తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ టైంలో కనీస సౌకర్యాలపై ద్రుష్టి సారించకుండా అడ్డగోలుగా ఆర్జిత సేవా రుసుంను పెంచడమేంటి?”అని ప్రశ్నించారు. తక్షణమే ఆర్జిత సేవా రుసుంను తగ్గించాలని సూచించారు. అట్లాగే కొండగట్టు దేవస్థానంలో కనీస సౌకర్యాల కల్పనపై ద్రుష్టి పెట్టి భక్తులకు ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం టీ బిసీ జేఏ<br>సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల నవంబర్ 13 జన సముద్రం జిల్లా ప్రతినిధి




బీసీ బిల్లు ను కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్పించాలనే డిమాండ్ తో బీసీ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.గురువారం బీసీ సంఘాలు జేఏ సీ జిల్లా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్ చౌరాస్తాలో అంబేద్కర్ విగ్రహం కు బీసీ బిల్లు అమలు చేయాలనే డిమాండ్ తో కూడిన వినతిపత్రం ను హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సమర్పించారు.అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మేమెంతో మాకంత రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందేనని, దేశ సంపదను సృష్టించే బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ లు లేని కారణంగా అన్ని రంగాల్లో వెనుక బడి పోతున్నామన్నారు.ఈ కార్యక్రమం లోబీసీ జేఏసి నాయకులు చింతల గంగాధర్,గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, లక్ష్మి,పెండెం గంగాధర్, గంగిపల్లి వేణు మాధవ్,గుగ్గిళ్ల సత్యనారాయణ,గాజుల శ్రీనివాస్,గాజుల నాగరాజు,అనుమల్ల సమ్రాట్,చేని తిరుపతి,రాపర్తి రవి, ఓరుగంటి భార్గవ్ రామ్,బింగి రాజేశం, బోగోజీ ముకేశ్ ఖన్నా,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరురాలులను అనూష భరత్ కుమార్ ముదిరాజ్ ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి పల్లె పల్ల రాజేశ్వర్ రెడ్డి .....



జనసంద్రం న్యూస్ జిల్లా ,.



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టుమండలంలోని మాసవోని రమేష్ గారి అనూష ముదిరాజ్ భరత్ కుమార్ ముదిరాజ్ గారి నూతన దంపతుల వివాహంలో పాల్గొన్న జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు మీరు నూతన దంపతులు కలకాలం పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని వారు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాసలోని ని రమేష్ వెంకటమ్మ , మాసగోనీ రంగయ్య వీరేష్, వెంకటేష్ , శ్రీనివాస్ కుమార్ , ఆంజనేయులు రమేష్ మాసగోని మహేష్ అశోక్ అనిల్ శ్రీకాంత్ బన్నీ అఖిల్, మోర ప్రదీప్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా-రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల నవంబర్ 13 జన సముద్రం జిల్లా ప్రతినిధి**



ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వారికీ భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.
గురువారం కలెక్టరేట్ ఐవోసి హాలు లో జిల్లా సంక్షేమ శాఖ ముద్రించిన వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్లని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లోంచి 15 శాతం వరకు చెల్లించేలా ఉత్తర్వులు జారీచేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా లోని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేశామన్నారు. వయోవృద్ధులకు సేవలందిస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజా గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, యాకోబు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో అల్ట్రా స్కానింగ్ చేయకుండా ప్రైవేట్ హాస్పిటల్స్ కు సహకరిస్తున్న జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినతి పత్రం,

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఈ జిల్లాకు సంబంధించినటువంటి అనారోగ్యానికి గురైనటువంటి పేద ప్రజల ప్రభుత్వం చేస్తున్న ప్రజా సేవలో భాగంగా పేద ప్రజలు అనారోగ్యంతో ఉన్నప్పుడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్నికొన్ని టెస్ట కోసము డాక్టర్లు వైద్య పరీక్షల కోసం స్క్రిప్ట్ రాసినప్పుడు పనిచేయడం లేదని సాకు చెబుతూ లేక సారు ఈ చిట్టిలో ఏం రాయలేదని మభ్యపెట్టి టెస్టులు చేయకుండా పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ నిర్లక్ష్యానికి పాల్పడుతూ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ దగ్గర వైద్యులు సూచించినటువంటి డిస్పెన్సరీ చిట్టిలో రాసినటువంటి అల్ట్రా సౌండ్ స్కానింగ్లు చేయకుండా, రోగులు ఎంతో బాధలో ఉండి అనారోగ్య కారణాలవల్ల ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి వైద్యం కోసం వస్తే నానా సాకులు చెబుతూ, నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ వైద్య సదుపాయాలు అందకుండా ప్రైవేట్ హాస్పిటల్స్ ని ప్రైవేట్ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను సంప్రదించే విధంగా, ప్రభుత్వ డాక్టర్ రాసిన చిట్టిని ప్రైవేట్ హాస్పిటల్స్ లో చూపిస్తే తేలికగా దానికి సంబంధించినటువంటి ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ లు వెంటనే చేస్తున్నారు. అదే చిట్టిని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బందికి చూపిస్తే, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ దగ్గర డాక్టర్ గారు ఇందులో ఏమీ రాయలేదు ఇన్షియల్ చేయించుకోండి రండి మరోసారి చేసుకొని రండి అప్పుడు స్కానింగ్ చేస్తాము లేని పక్షంలో ఇంకేవో సాగులు చెప్పి మొత్తం మీద ప్రైవేట్ ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లకు ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లే విధంగా సిబ్బంది ప్రోత్సహిస్తూ ప్రజల ఆయురారోగ్యాలతోటి చెలగాడటం ఆడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వము ప్రజల సౌకర్యార్థము ప్రజా ఆరోగ్య విషయాలలో పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలను సమకూర్చి వైద్యం చేయమని చెప్తుంటే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిబ్బంది ప్రవర్తిస్తున్నారు.
ప్రజా ఉపయోగ అవసరాల కోసము రోగుల అవసరాల కోసం ఉపయోగించే మూత్రశాలలకు సైతం తాళాలు వేసుకొని అపరిశుభ్రంగా ఉంచుకుంటూ నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ.... పేద ప్రజల ఆయురారోగ్యాలతోటి చెలగాటమాడుద్దని సంబంధిత యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్ళమని, జిల్లా పరిపాలన అధికారి జగన్ గారికి ఇట్టి విషయాన్ని వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.
ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు , జిల్లా సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్, సేవాలాల్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మిడేల్లిరమేష్, బత్తిని జితేందర్, శ్రీనివాస్, జానీ ,ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ నవంబర్ 13**




మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి ప్రాంతంలోని ప్రభుత్వ యునాని వైద్యశాల - ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు.
ఎమ్మెల్యే రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, డాక్టర్ సానియా ఫాతిమా మరియు ఫార్మాసిస్ట్ దయానంద నుండి ఆసుపత్రి కార్యకలాపాలపై వివరాలు తెలుసుకున్నారు.
అలాగే ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, మున్సిపల్ శానిటేషన్ అధికారులను తక్షణ చర్యలు తీసుకుని ఆసుపత్రి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ, ప్రతి ప్రజా వైద్యశాలలో నాణ్యమైన సేవలు అందేలా కృషి కొనసాగుతుందని తెలిపారు.
కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జె.ఎ.సి వెంకన్న, ఉస్మాన్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై, ప్రమాదంగా ఎండిపోయి ఉన్న చెట్టును పడగొట్టడం మంచిపనే.

### పేదవారు నివసించే ప్రాంతాలలో చిన్న చిన్న సందులను కూడా పంచాయితీ వారు బాగు చేస్తే బాగుంటుంది.

**జన సముద్రం న్యూస్ నవంబర్ 13 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**



**EOశ్రీనివాసరావు గారికి ధన్యవాదాలు.**



భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రహదారిపై బడా బాబుల భవంతుల ముందు ప్రమాదకరంగా ఉన్న ఎండిపోయిన చెట్టును పంచాయతీ ఈవో శ్రీనివాసరావు గారు దగ్గర ఉండి ఆ చెట్టును తీసివేయించడం మంచి పరిణామమే, వెరీ గుడ్అలాగే బడుగు బలహీన వర్గాల వారు నివసించే ప్రాంతంలో కరాబైన వీధులు, డ్రైన్లు దివ్య క్షేత్రం భద్రాచలంలో ఉన్నాయి. వీటిపై కూడా గ్రామపంచాయతీ ఈవో దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నది. ఆ ప్రాంత ప్రజలు తమ ప్రాంత రోడ్లు, మురికి కాలువలు గత కొన్నేళ్లుగా కరా బైన విషయం గ్రామపంచాయతీ వారికి తెలియజేయడం, తగు స్పందన లేకపోవడంతో మీడియా, సోషల్ మీడియా ద్వారా కూడా తెలియజేశారు. అయినా పట్టించుకున్న నాధుడు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక స్తోమత ఉన్న బడా బాబు లు తమ ఇండ్ల ముందు ఉన్న కరాబైన చెట్లను తీయించుకునే ఆర్థిక స్తోమత వారికి ఉన్నప్పటికీ, ఆకార్యం పంచాయితీ వారు చేయడం మంచి సాంప్రదాయమే, అలాగే పేదవారు ఉండే ప్రాంతాల పట్ల కూడా భద్రాచలం గ్రామపంచాయతీ వారు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏకగ్రీవంగా ఆలయ కమిటీ ఎన్నిక

### ఆలయ కమిటీ చైర్మన్ గా గడ్డం వెంకటేశ్వరరావు. వైస్ చైర్మన్ గా కూన చిన్నారావు

**జనసముద్రంన్యూస్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వేదాంతపురం గ్రామంలో వనంలో ఏం చేసి ఉన్న వన దుర్గంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు చైర్మన్గా గడ్డం వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్గా కూన చిన్నారావు కోశాధికారిగా దాది సోమరాజు. కార్యవర్గ సభ్యులుగా దాది వెంకటేశ్వరరావు. సంగీత సత్యనారాయణ. ఉప్పాడ హరి బ్రహ్మానందం. కూనదుర్గారావు. నడదీ లక్ష్మయ్య. గడ్డం రాముడు. పసుపులేటి నాగమణి. యలవర్తి శిరీష. దాది లక్ష్మి.కొయ్యల కమల. పైడిమంగ. దాది రాజేశ్వరి.గడ్డం వీరలక్ష్మి. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. వేదాంతపురం గ్రామంలో పురాతన కాలం నుంచి ఏంచేసివున్న శ్రీ వన దుర్గ అంబికా సమేత వన లింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దకాపు తోట వెంకటస్వామి మాజీ సర్పంచ్ సోమని శివ శంకర ప్రసాద్. పైడి లవర్ రాజు ప్రజలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం




**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.13)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని రాఘవపురం,చిన్నరావులపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,బాల్రాజ్,సోమ శివ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలపై దాడులు అమానుషం




### ట్రస్మా మండల నాయకులు సుధీర్ రావు, కార్తీక్ రావు

**ఎల్కతుర్తి, నవంబర్ 13 (జనసముద్రం న్యూస్):**
ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాలు చేసిన భౌతిక దాడులను తీవ్రంగా ఖండించారు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు. హనుమకొండ కలెక్టరేట్ ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పోలీస్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి ట్రస్మా మండల నాయకులు సుధీర్ రావు, కార్తీక్ రావు మాట్లాడుతూ..
“విద్యా రంగం పవిత్రమైనది. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయులపై దాడులు చేయడం మానవత్వానికి విరుద్ధం” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ర్యాలీ రూపంలో ఈ నిరసనలో భాగమయ్యాయి.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం,నవంబర్, 14.2025

# భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు.:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- జాతీయ రహదారుల పెండింగ్ పరిహారం చెల్లించాలి
- సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ



**జనసముద్రం న్యూస్ : నవంబర్13 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

భూ సేకరణ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు.
గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో సింగరేణి పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బుధవారం పేట, రామయ్య పల్లి, ఆదివారం పేట గ్రామాలలో సింగరేణి సంస్థ అవసరమైన భూ సేకరణ సంబంధించి వివరాలు అందించారని, ఎస్.డి.సి, ఎంపిడిఓ, తహసిల్దార్, సింగరేణి సంస్థ అధికారులు సమన్వయంతో పని చేస్తూ సజావుగా భూ సేకరణ జరిగే విధంగా చూడాలని అన్నారు. రామగిరి మండలం లో జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్ పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, రామగిరి తహసిల్దార్ సుమన్, ఎంపిడిఓ, ఎంపిఓ, సింగరేణి అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫాస్ట్ ట్రాక్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తికి సన్మానం

## మర్యాదపూర్వకంగా కలిసిన బార్ కార్యవర్గం



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (నవంబర్ 13 )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్ట్ ట్రాక్. ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపట్టిన శ్రీమతి రాధిక జైస్వాల్ గారిని గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి కటకం జనార్ధన్ నాగుల సంపత్ కుమార్. బొజ్జ మహేందర్.గుజ్జే మనోహర్.గుడిపల్లి మహేష్ కుమార్ రాజశేఖర్.మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ అన్నపూర్ణ ఉన్నారు

# కందుల కుటుంబానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శ..!

**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 13 :**





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల పరిధిలోని పెదకొదమగుండ్ల పంచాయతీ కాకానివారిపాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా.., వారి కుటుంబ సభ్యులను మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కందిమళ్ల లక్ష్మయ్య, గడిపూడి రామకృష్ణ, కోదాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# యర్రబాలెం లో జరిగిన ఎన్ సి డి సి డి 4.0 సర్వే

## పాల్గొన్న ఏఎన్ఎం , ఆశా వర్కర్

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 13:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం పట్లవీడు పంచాయతీ లోని యర్రబాలెం గ్రామంలో పట్లవీడు సచివాలయం వారి హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ సి డి సిడి 4.0 సర్వే జరిగింది. ఈ సర్వే లో భాగంగా ఇంటింటికీ తిరిగి సర్వే చేయటం జరిగింది. ఈ సర్వే కార్యక్రమంలో ఏఎన్ఎం ఎల్.కోటేశ్వరమ్మ, ఆశా వర్కర్ యం.అంజలి పాల్గొన్నారు.

# యాదవ కార్తీక వన సమారాధన

## పాంప్లెంట్ ను ఆవిష్కరించిన జిల్లా యాదవ సంఘం నాయకులు .

**జనసముద్రం న్యూస్ నవంబర్ 13**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకా తిరుమల లో గురువారం యాదవ కళ్యాణ మండపంలో నవంబర్ 16వ తారీఖున ఆదివారం దెందులూరు మండలం గోపన్నపాలెం పి ఈ టి కాలేజీ గ్రౌండ్స్ లో జరగబోయే యాదవ కార్తీక వన సమారాధన పాంప్లెంట్ ను ఆవిష్కరించిన జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల బుజ్జి మరియు ద్వారకా తిరుమల యాదవ సంఘం నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావిచ్చేస్తున్నఏలూరుఎంపీ పుట్టా మహేష్ యాదవ్, హౌసింగ్ మినిస్టర్ కొలుసు పార్థసారథి యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్తదితరులుఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని యాదవ్ సంఘం నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల యాదవ సంఘం నాయకులు ములకల రాంబాబు, గుర్రముచ్చు వెంకన్న, పాకనాటి సుబ్బారావు, కంచుం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# యార్లగడ్డ కు రామన్నగూడెం ప్రజల కృతజ్ఞతలు

**హనుమాన్ జంక్షన్ : జనసముద్రం ప్రతినిధి సురేష్**

బాపులపాడు మండలం రామన్నగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరముల నుంచి జిల్లా పరిషత్ రోడ్డు గోతులతో అద్వానంగా మారింది. నడవడానికి, బైక్లు, ఆటోలు వెళ్లడానికి ఇబ్బందిగా ఉండటంతో గ్రామ ప్రజలు మన కూటమి నాయకులు అందరూ కలిసి డిసి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ కి తెలియచేసారు. ఆయన వెంటనే స్పందించి మన గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్, అయిన యార్లగడ్డ వెంకట్రావు సమస్య ను వివరించి ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకివెళ్లారు. ఎమ్మెల్యే యార్లగడ్డ తక్షణమే స్పందించి అధికారులతో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం ఐదు లారీల్లో గ్రావిల్ మన రామన్నగూడెం గ్రామానికి పంపించడం అలాగే జెసిబి సహాయంతో పోసిన గ్రావెల్ ని దగ్గర ఉండి కూటమి నాయకులు సర్పంచ్ చదును చేయించడం జరిగింది. మన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ పిలిస్తే పలికే మంచి మనిషి గన్నవరం నియోజకవర్గం లో అభివృద్ధి బాటలో వెళున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ కి మన రామన్నగూడెం గ్రామ ప్రజలు తరఫున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. అట్లాగే సమస్యల పరిష్కారంలో వేగవంతం గా స్పందిస్తున్న వెంకట్రావ్ గన్నవరం గడ్డమీద మళ్లీ మళ్లీ ఎమ్మెల్యే గా ఉండాలని మనస్పూర్తిగా రామన్నగూడెం గ్రామ ప్రజల తరఫున కోరుకుంటున్నాం

# నవంబర్ 17 నచలో ఢిల్లీ

- ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 17న జరుగు ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

**జనసముద్రం (నవంబర్ 13)**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో..జిల్లా కేంద్రంలో ని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నవంబర్ 17న,ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది
రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మేధావులు మండల నాయకత్వం ప్రతి మాదిగ బిడ్డ ఛలో ఢిల్లీ విజయవంతం చేయడానికి కృషి చేయాలనీ కోరారు.ఈ రోజు ట్రైన్ టికెట్స్ బుక్ చేయించుకోవాలని కోరారు..
ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎం ఎస్ పి. జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ
ఎం ఎస్ పి. జిల్లా అధికార ప్రతినిధి గుంట్రెడ్డి రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్. జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ. ఎమ్మార్పీఎస్. జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ. విహెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ సడిమెల శోభరాణి మాదిగ. ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు బడుగు లింగం మాదిగ,జిల్లా నాయకులు అందె సామియేలు మాదిగ.పంగరవిమాదిగ.అంకని ప్రభు మాదిగ.పంగ రాజలింగం మాదిగ.మార్వాడి దేవరాజు మాదిగ. గద్దల గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..



- దాడికి నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ
- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

# న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**జనసముద్రం (నవంబర్ 13)**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

వృత్తి ధర్మంలో భాగంగా ఈ నెల 12న నిర్మల్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ పై అక్కడి సీఐ కృష్ణ, ఎస్సైలు సంజీవ్ అశోక్ లు వారి సిబ్బంది న్యాయవాది విధులను అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడానికి ఖండిస్తూ.
పోలీసుల దుశ్చర్యకు నిరసనగా గురువారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులందరం నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు.
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్ రేగుల దేవేందర్.పొత్తూరు అనిల్ కుమార్,విద్యాసాగర రావు పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గోపికృష్ణ, వెంట రాజు, పర్లపెల్లి అంజయ్య,బొజ్జమహేందర్, మహిళ న్యాయవాదులు పద్మ ,అన్నపూర్ణ ,పడిగెల మమతా ,నయమా నాసారి , తదితరులున్నారు.

# ఆవిష్కరణతో పాటు ఆశయాలు నెరవేర్చండి:ఆదివాసీపార్టీ

**జన సముద్రం న్యూస్,నవంబర్,తేది13**




అల్లూరి జిల్లా భగవాన్ బిర్సా ముండా విగ్రహ ఆవిష్కరణతో పాటు ఆయన ఆశయాలు నెరవేర్చండని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు.ఆదివాసీ పోరాట యోధుడు భగవాన్ బిర్సముండా 150 జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహం పాడేరు లో ఆవిష్కరణ చేయడం సంతోషకరమే, విగ్రహాన్ని ఆవిష్కరించినంతమాత్రనా బిర్సాముండా ఆశయాలు నెరవేరినట్లు కాదని,బిర్సాముండా వారసులైనా ఆదివాసీల మీద జరుగుతున్న దాడులను పాలకులు ఎందుకు ఆపలేకపోతున్నారని, మణిపూర్ లో ఆదివాసీల మీద దాడులు జరుగుతుంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడలేదు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో వేలాది ఆదివాసీ కుటుంబాలు గంగపాలు అవుతుంటే వారికి ప్యాకేజీ ఇవ్వకుండానే అక్కడ నుండి తరలించడానికి ప్రయత్నం జరుగుతోందని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకుతీరనిఅన్యాయంచేస్తుంటేమాట్లడవలసిన పవన్ కళ్యాణ్ మాట్లాడం లేదని,శత శాతం ఉద్యోగాలు కల్పించే జిఓ నెం 3 రద్దు అయితే,దానికి ప్రత్యన్మాయం చేయవలసిన ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లడంలేదు.ఆదివాసీలను గంగపాలు చేయడానికి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ల నిర్మాణం జరపతలపెడితే పవన్ కళ్యాణ్ కళ్లుండి కబోది లాగా నోరు ఉండే మూగవాడిలాగా సినిమా లో నటించినట్లు నటించడం ఎంతవరకు సమంజసమని నిలదీసారు. భగవాన్ బిర్సా ముండా తన వారసులైనా ఆదివాసీలకుఅన్యాయంజరగకూడదనిఆశించారని,ఆయన ఆశయాలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేసారు.

# అన్ని మండలాలును కరువు మండలాలుగా ప్రకటించాలి.

- భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు డిమాండ్.
- తహశీల్దార్ కు సిపిఐ నాయకులు వినతి.

**కుందుర్పి, నవంబర్ 13 జనసముద్రం న్యూస్:**



కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలను కరువు మండలాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.
గురువారం మండల కేంద్రమైన కుందుర్పి మండల తహసిల్దార్ కార్యాలయం తహశీల్దార్ దాసరి, ఓబులేష్ కు సిపిఐ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాలనుండి వర్షాలు సరిగా కురువలేదన్నారు. రైతులు కూలీలు ఇతర జనాలు త్రాగునీరు, సాగునీరు సౌకర్యం కొరతతో చాలా ఇబ్బందులు పడుతూ వున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మూగ పశువులకు త్రాగునీరు గడ్డి మేత లేక,మనుషులకు నివాసం వున్న చోట పనులు లేక వలసలు పోతున్నారని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ వేసవికి తాగునీరు ప్రభావం తీవ్రంగా ఉందని గుర్తు చేశారు . కాగా తాగునీరు , కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తూ కూలీల వేతనాలు కూడా పెంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున ప్రభుత్వాలును ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని అన్ని మండలాలును కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.ఈ సమస్యలును పరిష్కారం చేయని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశలు వారిగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.
ఈకార్యక్రమంలో.బికె,శివలింగప్పమండల కార్యదర్శి, వై,గోపాల్ శ్యాముల్ ,మండల సహాయ కార్యదర్శి, హరిదాసులు ఆర్,టి,ఐ,గోపాల్ ,రవి ,విరూపాక్ష,సన్న రంగప్ప,యం,హనుమంత రాయుడు,గంగాధరప్ప ,గోవిందప్ప,వి,హనుమంతరాయుడులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ అధికారులు సున్నితంగా స్పందించాలి.

## వైస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రీమల గంగాధర్(గంగన్న).

**జనసముద్రం న్యూస్.నవంబర్, తేది 13**



అల్లూరి జిల్లా కొయ్యూరు గిరిజన ప్రాంత ప్రజలు అమాయకత్వానికి ప్రతీకలని,ప్రేమ,ఆప్యాయతలకు ప్రతిరూపాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి రీమల గంగాధర్ (గంగన్న) అన్నారు.గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ప్రభుత్వ అధికారులు,ఆప్రాంతప్రజలజీవనవిధానాలు,సంస్కృతి, సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.గంగన్న మాట్లాడుతూ,
"ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేసే పవిత్ర బాధ్యతని. గిరిజన ప్రాంత ప్రజలు ఎవరినైనా హృదయపూర్వకంగా ఆదరిస్తారని, అలాంటి ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం అనేది అన్యాయం" అని అన్నారు.ప్రజల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కారం చేసే దిశగా కృషి చేయడం ద్వారా మాత్రమే అధికారులు ప్రజల విశ్వాసాన్ని పొందగలరని ఆయన పేర్కొన్నారు.
"ప్రజల సమస్యల పట్ల,ప్రాంతీయ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు తక్షణమే డిప్యూటేషన్ లేదాట్రాన్స్ఫర్ద్వారా వెళ్లిపోవడం మంచిదని,లేకపోత ప్రజలుస్వయంగాఆఫీసులముందేధర్నాలు,పోరాటాలు చేయాల్సిన పరిస్థితి వస్తుంది" అన్నారు.
అలాగేప్రజలకోసంనిబద్ధతతో పనిచేసే అధికారులను గిరిజన ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని,అలాంటి అధికారులు మారిపోతే ప్రజల కంట నీరు పెట్టుకుంటారని చెప్పారు."ప్రజల మన్నన పొందడం ద్వారా ప్రభుత్వ సేవలో ఉన్న గొప్పతనం తెలుస్తుందని, అందువల్ల ప్రజల సమస్యల పట్ల నిజాయితీగా స్పందించి, అభివృద్ధి కోసం కృషి చేయండి" అని గంగన్న పిలుపునిచ్చారు.అల్లూరి జిల్లాలోని ప్రతి శాఖాధికారులు గిరిజన ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యలను అర్థం చేసుకొని,పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలని ఆయన అధికారులను విన్నవించారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో 29వ రోజు భాగంగా సత్తి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వాములుకి అన్నదానం



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:13

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 29వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా సత్తి వెంకటరెడ్డి శ్రీమతి సత్యవతి దంపతులు వారి 1.కుమారుడు సత్తి శివన్నారాయణరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు 2.కుమారుడు

సత్తి వెంకటకృష్ణారెడ్డి శ్రీమతి రత్నకుమారి దంపతులు వారి మనవడు 1.సత్తి వెంకటరెడ్డి శ్రీమతి దివ్యజ్యోతి దంపతులు వారి మనవడు2.సత్తి దుర్గాప్రసాద్ రెడ్డి వారి మనమరాలు సత్యశ్రీ మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు....

# మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసినసోషల్ మీడియా కన్వీనర్ రాజు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:13



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్,పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు నేకూరి రాజు తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నేకూరి రాజు మాట్లాడుతూ,జగనన్నను మరొకసారి కలవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని.ఆయన పలకరింపు తీరు ఎల్లప్పుడూ మనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు.నియోజకవర్గ పరిస్థితులపై జగన్ ఆరా తీయగా,రాజు స్పందిస్తూ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు ఎంతో చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని,కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ ముందుంటారనే విషయాన్ని కూడా వివరించారు.పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు అలాగే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి లాంటి నిబద్ధత కలిగిన నాయకుడిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించడానికి అందరూ మరింత ఉత్సాహంతో కృషి చేయాలని జగన్ పిలుపునిచ్చినట్లు రాజు తెలిపారు.

# 16కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బిక్కవోలు శ్రీ లక్ష్మి గణపతి ఆలయ అభివృద్ధి పథకం



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:13

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో శ్రీ లక్ష్మి గణపతి ఆలయం అభివృద్ధి దిశగా కీలక ముందడుగు పడింది.సుమారు 16 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆలయ అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. గ్రామస్థుల విరాళాలతో ఇప్పటికే ఒక ఎకరం భూమి సేకరించగా,మరో ఎకర ముప్పై సెంట్ల భూమి సేకరణకు గ్రామస్థులు విరాళాలు సేకరిస్తున్నారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దేవాదాయ శాఖ అధికారులతో సమావేశమయ్యారు.ఆలయ ప్రతిష్ఠను పెంచే విధంగా సువిశాలమైన ఆలయ నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలు, అన్నదాన కేంద్రం, సాంస్కృతిక కార్యక్రమాల స్థలం వంటి సదుపాయాలను ప్రతిపాదనల్లో చేర్చారు.దేవాదాయ శాఖ మంత్రికి, ముఖ్యమంత్రికి ఈ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో ప్రాజెక్టు అమలు దశలోకి వెళ్లే అవకాశముందని తెలియజేశారు

# విజయవాడ లో పట్టపగలే దారుణ హత్య.. భార్యను హత్య చేసిన భర్త



విజయవాడ: నవంబర్ 13 జనసముద్రం ప్రతినిధి సురేష్

విజయవాడ లో దారుణం చోటు చేసుకుంది.గురువారం మధ్యాహ్నం అందరూ చూస్తుండగానే భార్యను అతి దారుణంగా గొంతు కోసి హత్య చేసిన భర్త. మృతురాలు విజయా టాకీస్ వద్ద విన్స్ హాస్పిటల్ లో పని చేస్తున్నట్లు సమాచారం. అనంతరం సూర్యారావు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయిన భర్త. విషయం తెలుసుకున్న పోలీసులు హత్యకు గురైన మహిళ మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# శ్రీరామ వారి వివాహానికి హాజరైన యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలి రెడ్డి సుబ్బారెడ్డి



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 13

లక్కిరెడ్డి పల్లె మండలం పందిళ్ళ పల్లె పంచాయతీ పందిళ్ళ పల్లె కు చెందిన శ్రీరామ విశ్వనాధ కుమార్తె రజిని వెడ్స్ సాయి నాద్ వివాహానికి రాయచోటి మాసాపేట సాయి శుభ కళ్యాణ మండపం నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియచేసిన అటవి శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్ర గొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోలి రెడ్డి సుబ్బారెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజేంద్ర రెడ్డి ,బడుగు వాసు,పోలిరెడ్డి దేవ ప్రకాశ్ రెడ్డి, రవీంద్రరెడ్డి,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

# మద్దిరేవుల సచివాలయం లో సచివాలయం లోఉలవలను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

లక్కిరెడ్డిపల్లి:జనసముద్రం న్యూస్ నవంబర్ 13



లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల పంచాయతీ లోని సచివాలయం నందు రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు రాయచోటి టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసన్నరెడ్డి సూచనల మేరకు రైతులకు ఉలవలు టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ప్రతి రైతు ఉలవల ను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యం.రవికుమార్ రెడ్డి,మల్లికార్జున (అగ్రికల్చర్), ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, భాస్కర్ రాజు పాల్గొన్నారు.కార్యక్రమంలో రైతులు రాధాకృష్ణ, గంగయ్య, భాస్కర ,శ్రీనివాసులు, భాస్కర్, చిన్న ఓబులేసు, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
నవంబర్ 13 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయం లో 58వ జాతీయ గ్రంథాలయ వారికోత్సవాలు 14 నుండి 20 వరకు జరగనున్నాయి .

ఈ వారోత్సవాల్లో ద్వారకాతిరుమల గ్రామంలోని అన్ని స్కూల్స్ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రంథాలయ అధికారి కోరారు.శుక్రవారం ఉదయం ద్వారకాతిరుమల సర్పంచ్ స్వర్ణలత వారిచే గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమగును. ఉదయం 10 గంటలకు జవహర్ లాల్ నెహ్రూ 137వ జయంతి పురస్కరించుకుని బాలల దినోత్సవం జరుగును.

శనివారం ఉదయం 10 గంటలకు ద్వారకాతిరుమల ఎంఈఓ 2 పి వెంకట రావు వారిచే పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరుగును.

మధ్యాహ్నం 2 గంటలకు "క్యారమ్స్" పోటీలు జరుగును.

ఆదివారం ఉదయం 9 గంటలకు "చిత్రలేఖనం" పోటీలు జరుగును.

మధ్యాహ్నం రెండు గంటలకు నిరుద్యోగం పై అవగాహన సదస్సు జరుగును.

సోమవారం ఉదయం 8 గంటలకు "కవి సమ్మేళనం" కార్యక్రమం జరుగును.

మంగళవారం ఉదయం 10 గంటలకు "వ్యాసరచన" పోటీలు జరుగును.

బుధవారం ఉదయం 10 గంటలకు ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని "దిశ చట్టం "పై డిబేట్ కార్యక్రమం జరుగును జడ్జిగా టీ కమలాకుమారి మహిళపోలీస్ద్వారకాతిరుమలవారువ్యవహరించెదరు .గురువారం ఉదయం 10 గంటలకు "అక్షరాస్యత దినోత్సవ"కార్యక్రమము జరుగును మధ్యాహ్నం రెండుగంటలకువారోత్సవాల ముగింపు సభ మరియు బహుమతులప్రధానోత్సవకార్యక్రమంజరుగును.



ద్వారకాతిరుమలమరియుపరిసర ప్రాంత పాఠకులకు విద్యార్థులుఈఅవకాశాన్నివినియెాగించుకోవాలని 58వ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా విద్యార్థులు కు లైఫ్ లాంగ్ వ్యాలిడిటీ తో 15 రూపాయలకేసభ్యత్వంఇవ్వబడినదిగ్రంథాలయాధికారి ఎన్ .సిహెచ్. రామకృష్ణ తెలిపారు.

# బండారుగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ క్యాన్ల బహుకరణ

బాపులపాడు మండలం, నవంబర్ 13:
జనసముద్రం ప్రతినిధి సురేష్

బాపులపాడు మండలం పరిధిలోని బండారుగూడెం గ్రామంలో ఈరోజు (నవంబర్ 13, 2025) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) –

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా కూలింగ్ వాటర్ క్యాన్లను బహుమతిగా అందించారు. హెల్త్ సెంటర్‌కు వీరంకి దుర్గయ్య జ్ఞాపకార్థం విరాళం

గ్రామంలోని హెల్త్ సెంటర్‌కు కామ్రేడ్ వీరంకి దుర్గయ్య జ్ఞాపకార్థంగా, వారి కుమారులైన వీరంకి రామారావు ఒక కూలింగ్ వాటర్ క్యాన్‌ను బహుకరించారు. ఈ వాటర్ క్యాన్ హెల్త్ సెంటర్‌కు వచ్చే రోగులకు, సిబ్బందికి ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

సచివాలయానికి బర్రె రెడ్డమ్మ స్మారకంగా విరాళం





అదేవిధంగా, గ్రామ సచివాలయంలో పనిచేసే సిబ్బంది మరియు సేవలు పొందేవారి సౌకర్యార్థం, కామ్రేడ్ బర్రె రెడ్డమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు, సిపిఎం పార్టీ బండారుగూడెం గ్రామ నాయకులు అయిన బర్రె లెనిన్ ఒక కూలింగ్ వాటర్ క్యాన్‌ను బహుమతిగా అందజేశారు.?ఈ రెండు విరాళాలను అందించినదాతల కుటుంబాలకు సిపిఎం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఈ సేవా కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, హెల్త్‌సెంటర్‌అధికారినాగమణితదితరులుపాల్గొన్నారు . సిపిఎం పార్టీ నాయకులు గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# అనపర్తి నియోజకవర్గ టిడిపి మండల కమిటీల సామూహిక ప్రమాణ స్వీకారం

## యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో బలభద్రపురం ఏం ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహణ..




జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:13

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల కమిటీలు,గ్రామ కమిటీలు,యూనిట్, క్లస్టర్,బూత్ కమిటీల సామూహిక ప్రమాణ స్వీకార కార్యక్రమం బిక్కవోలు మండలం బలభద్రపురం ఏం ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ,యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో పదవులు పొందిన నాయకులందరితో సామూహికంగా ప్రమాణస్వీకారం టిడిపి సీనియర్ నేత రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలతో వేగంగా ముందుకు సాగుతోంది.ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోంది. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీలో చేరినా,ఆయన కుమారుడు మనోజ్ పార్టీ పట్ల నిబద్ధతతోవ్యవహరిస్తూక్యాడర్‌కి అండగా నిలబడటం ప్రశంసనీయంఅన్నారు.మనోజ్ రెడ్డికి పార్టీ కార్యకర్తలు సంపూర్ణ సహకారం అందించాలని కోరుతున్నని తెలిపారు.

యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ పదవులు పొందిన టిడిపి నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు,మా కుటుంబం ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుంది.పార్టీ కార్యక్రమాలకు పిలుపు రాకపోయినా, సోషల్మీడియా సందేశాలనే అధికారిక పిలుపుగా భావించి చురుకుగా పాల్గొనాలి. ఇది మన అందరి పార్టీ, మన బలం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిరసపల్లినాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు,ఏఎంసి చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు,ఆత్మకమిటీసభ్యులు, సొసైటీ సభ్యులు,నీటి సంఘ ప్రతినిధులు, అనపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన మండల అభివృద్ధి అధికారి సగిలి .విజయరావు

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ నవంబర్ 13

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలం తల్లివారిపల్లె మై స్కూల్,మై ప్రైడ్,లో భాగముగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలతల్లంవారిపల్లెనుసందర్శించడమైనది. ఎస్ ఏ 1 పరీక్షలను పరిశీలించడమైనది.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. వారితో విద్యా విషయాలకు సంబంధించి చర్చించడం అయినది. ఇప్పటివరకు జరిగిన ఎఫ్ ఏ 1 మరియు ఎఫ్ ఏ 2 మార్కులను పరిశీలించడమైనది. ఇప్పుడు జరిగే పరీక్షలు మార్కులు మరియు గతంలో జరిగిన పరీక్షలకు వచ్చిన మార్కులకు కంపారిజన్ చేస్తూ రేపు వారంలో సమీక్షించడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.

రేపటి నుంచి జరిగే పరీక్షలకు సిద్ధం కావాలని మంచి మార్కులుతెచ్చుకోవాలని విద్యార్థులను ఉత్సాహపరిచే విధంగా ఆశించడం అయినది.



# ఫ్రెండ్స్ ట్రస్ట్ ద్వారా మారుమూల ప్రాంతంలో దుప్పట్లు పంపిణీ

సత్యసాయి జిల్లా ,కదిరి తాలూకా
తలుపుల మండలం.జనసముద్రం.. న్యూస్ నవంబర్ 13

మండల పరిధిలోని మారుమూల గ్రామమైన భూపతివారిపల్లి, చంద్ర నాయక్ తాండ గ్రామాలలో నేడు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు, దివ్యాంగులకు మరియు వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ మాట్లాడుతూ ఇప్పటినుంచి చలికాలం ప్రారంభం అవ్వడంతో అలాగే అతి చలి తీవ్రత ప్రాంతాలు కాబట్టి పేద ప్రజలు చలితో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో తన వంతు సహాయంగా ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలియపరిచారు అలాగే ఏమైనా పేద ప్రజలకు





సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తమ వంతు పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మీ అందరి సహకారంతో భవిష్యత్తులో పేద ప్రజలకు మరింతసేవాకార్యక్రమాలుచేస్తామని తెలియజేశారు. దుప్పట్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రకాష్, వేణు, అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్త, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.





**చిన్నమండెం జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

చిన్నమండెం టౌన్ నందు మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .
ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి హరితమ్మ వారి సోదరుడు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మరియు పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి చిన్నమండెం మండలఅధ్యక్షుడుమూగిరెడ్డప్ప,మరియు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.... ఈ సందర్భంగా మంత్రికి గజమాలతో, బాణ సంచాలతో ఘన స్వాగతం పలికిన చిన్నమండెం మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు.

# శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరాజుగారి పల్లి పంచాయతీ దేవలంపల్లి లో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవంలోపాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి నుంచి తీర్థ ప్రసాదాలు అందుకొని, ఆశీర్వాదం పొందిన రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి వారి వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం,టిడిపి నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్రారెడ్డి,మాగంటిపాపయ్య,మండ్లరామాంజనేయుల ు, సిద్ధక వెంకటరామిరెడ్డి, కొత్తపల్లి యోగాంజనేయులు, జనార్దన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి, మూగి రమణ, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, మల్లీ, కస్తూరి రాజు గారిపల్లిగ్రామటిడిపినాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కోసమే అధికారులు పనిచేయాలి





**- అధికారులు కూడా వేగంగా పరిష్కారం చూపాలి**
**- రాజంపేట టీడీపీ ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు**

**జనసముద్రం వీరబల్లి నవంబర్ 13**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని,ప్రజలందరికీ అండగా నిలుస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు భరోసా కల్పించారు. ప్రజా దర్బార్ కు వచ్చిన వారిలో అధిక శాతం తాము ఎదుర్కొన్న కష్టాలను, న్యాయాలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు.
గురువారం నాడు వీరబల్లె మండల కేంద్రంగా స్థానిక తహసిల్దార్,సబ్ఇన్స్పెక్టర్ఆఫ్పోలీస్ఎస్సై,పంచాయతీ రాజ్ అధికారులు,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,శాఖల అధికారులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు.
అదేవిధంగా చమర్తి ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.సమస్య తీవ్రతను బట్టిఅక్కడికక్కడేపరిష్కరించాలనిసంబంధితఅధికారుల ను ఆయన ఆదేశించారు.
ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రోడ్లు, భూ ఆక్రమణలు, భూమి ఆన్లైన్ సమస్యలపై అధికంగా విజ్ఞప్తులు అందుతున్నాయని, గత వైకాపా కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని చమర్తి జగన్ మోహన్ రాజు ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు, సింగిల్ విండో చైర్మన్ అమరేశ్వర రాజు,పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సర్వీస్ రిజిస్టర్లు పంపిణీ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 13**




నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికైన ఉపాధ్యాయులకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో సర్వీస్ రిజిస్టర్లు మండల విద్యాశాఖ అధికారులు చక్రి నాయక్ మరియు వెంకటసుబ్బయ్యలు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, మండల నాయకులు నాగరాజు, పూజారి వెంకటేశ్వర్లు, నూతన ఉపాధ్యాయులు గంగాధర్ మరియు సావిత్రిలు పాల్గొన్నారు

# టిడిపి నాయకులు ఓబులేసు ని పరామర్శించిన యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

కోనంపేట నుండి లక్కిరెడ్డిపల్లికి అవసర నిమిత్తం బైక్ లో వెళ్తుండగా బైక్ స్కిడ్ అయ్యి కింద పడి స్వల్ప గాయాలు తగిలి బెడ్ రెస్ట్ తీసుకుంటున్న దప్పేపల్లి గ్రామం గొల్లపల్లి కి చెందిన టిడిపి నాయకులు ముమ్మనబోయిన నెంబర్ ఓబులేసు ని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్
ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కేశవయ్య, లక్ష్మీ నారాయణ, ఈ కార్యక్రమంబాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, రామాంజనేయులు దప్పేపల్లి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

# ప్రపంచ మధుమేహ (చక్కర వ్యాధి) దినోత్సవం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**(జనసముద్రం )(రాజుపాలెం)నవంబరు 14:**



న నిర్వహించబడుతుంది. మధుమేహం వ్యాధి నియంత్రణకోసం కృత్రిమ ఇన్సులిన్ను కనుగొన్న శాస్త్రవేత్త ఫ్రెడరిక్ బాంటింగ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజున ఈ దినోత్సవం జరుపుకుంటారు దీనికి ముఖ్య కారణం శరీరం ఇన్సులిన్ను సరిగా ఉత్పత్తి చేయలేకపోవడం లేదా ఇన్సులిన్కు సరిగా స్పందించకపోవడం. దీని లక్షణాలు: తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, అస్పష్టమైన చూపు, కారణం లేకుండా బరువు తగ్గడం, మరియు అలసట. సరైన ఆహారం, వ్యాయామం, మరియు డాక్టర్ సలహాతో మందులు తీసుకోవడం ద్వారా దీనిని నియంత్రించవచ్చు. మధుమేహం అంటే ఏమిటి? మధుమేహం అంటే మీ శరీరం ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియకు ఆటంకం కలగడం.తిన్న ఆహారం గ్లూకోజ్గా మారి రక్తంలోకి చేరుతుంది. రక్తంలో చక్కెర పెరిగినప్పుడు, ప్యాంక్రియాస్ ఇన్సులిన్ను విడుదల చేస్తుంది. ఇన్సులిన్ గ్లూకోజ్ను కణాలలోకిప్రవేశించడానికిసహాయపడుతుంది.శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయనప్పుడు లేదా ఇన్సులిన్ను సరిగా ఉపయోగించనప్పుడు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. మధుమేహం రకాలు టైప్ 1 మధుమేహం: శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయదు.టైప్ 2 మధుమేహం: శరీరం ఇన్సులిన్నుసరిగాఉపయోగించదు,ఇదిసాధారణంగా అధికబరువుఉన్నవారిలో కనిపిస్తుంది.
ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి ఈ రకమే ఉంటుంది.గర్భధారణ మధుమేహం: గర్భధారణ సమయంలో వస్తుంది. మధుమేహం లక్షణాలు తరచుగా మూత్ర విసర్జనఅధిక దాహంఅస్పష్టమైన దృష్టికారణం లేకుండా బరువు తగ్గడంతీవ్రమైన అలసట లేదా బద్ధకం నిర్ధారణ ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్ పరీక్ష: ఉదయం పరగడపున రక్తంలో గ్లూకోజ్ స్థాయిని కొలుస్తారు. లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మధుమేహం ఉన్నట్లు నిర్ధారణ అవుతుంది.
మధ్య ఉంటే ప్రీ-డయాబెటిస్ ఉన్నట్లుగా భావిస్తారు. చికిత్స మరియు నిర్వహణ ఆహారం: కొవ్వు, ఉప్పు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకుదూరంగాఉండాలి.పండ్లు,కూరగాయలు, మరియు ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి.వ్యాయామం: క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం చాలా ముఖ్యం.మందులు: డాక్టర్ సూచించిన విధంగా ఇన్సులిన్ లేదా ఇతర మందులు తీసుకోవాలి.జీవనశైలి మార్పులు: ఒత్తిడిని తగ్గించుకోవడం, తగినంత నిద్రపోవడం వంటివి కూడా ముఖ్యమే. తప్పకుండా కొన్ని విడిచి పెట్టవలెను మద్యపానము పాలు నూనె నెయ్యి పిండి పదార్థాలు పెరుగు తీపి ఉప్పు కొత్త బియ్యంతో వండిన అన్నము చెరుకు రసం బెల్లము నీటి యందు నివసించు జీవుల మాంసము పగటి నిద్ర మూత్రమును ఆపుకొనుట అధికంగా ఆహారము భుజించుటమధుమేహం వలన ఉపద్రవాలు ఎక్కువగా ఉంటాయి అవి కంటి రెటీనా సమస్యలు మూత్రపిండ సమస్యలు నరాలసమస్యలు మెదడుకు పక్షవాతం స్యలు గుండెపోటు సూక్ష్మ రక్తనాళాల వ్యాధులు మొదలైన వస్తాయి ఆయుర్వేద అనుసారం జీవన శైలి మార్పులు చేసుకోవాలి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరుస్తున్నారు ఉదయాన్నే లేచి నడుచుట లేదా వ్యాయామం చేయుట యోగ ధ్యానము ప్రాణయామము క్రమం తప్పకుండా చేయవలెను తక్కువ కొవ్వు ఉన్న పదార్థాలను తీసుకోవాలని గోధుమలు బార్లీ రాగి జొన్న చిరుధాన్యాలు సోయా మొదలవునవి ఎక్కువ తీసుకోవాలి మెంతి పాలకూరా తదితర ఆకురాలు తీసుకోవాలి మధుమేహం నియంత్రణ గురించి ఆహారంలో దాల్చిన చెక్క ఉసిరికాయ మంచి పసుపు మెంతులు నేరేడు కాకరకాయ వేప ఉల్లిపాయ క్రమం తప్పకుండా తీసుకోవాలి పైన వాటిని గురించి ఏదైనా డౌట్ ఉంటే దగ్గర్లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు వైద్యాధికారిని సంప్రదించి గలరు మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

# నాటు సారా వద్దు - కుటుంబమే ముద్దు

**- నాటు సారా పై అవగాహన సదస్సు**
**- చేయి చేయి కలుపుదాం సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం**
**- నాటు సారా తాగి ఏ విధంగా కుటుంబాలు విచ్చలవిడైపోతున్నాయో మనం ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నాం ,**

**జనసముద్ర న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 13**

లింగపాలెంమండలంవేములపల్లిగ్రామసచివాలయం లో నాటు సారా తాగితే వచ్చే నష్టాలు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది
ఈ సదస్సు కి ముఖ్యఅతిథిగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ఆవులయ్య , చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ.పి.అశోక్, గ్రామ సర్పంచ్ నత్త దివ్య దీప్తి, పంచాయతీ సెక్రటరీ , VRO, VRA, జీఎంస్క్ సంధ్యా రాణి , ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ సిబ్బంది,గ్రామపెద్దలు,ANM,Exప్రెసిడెంట్,అంగన్ వాడి మహిళలు,డ్వాక్రా మహిళలు, ఆషా వర్కర్స్, రావడం జరిగింది !
గ్రామంలో ఇది మొదలుకొని ఎవరు నాటు సారా అమ్మినా , నాటు సారా తయారుచేసిన వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలియజేశారు
అలాగేగ్రామంలోపిడియాక్ట్నుఅమలుపరుస్తున్నామని గ్రామ పంచాయతీ అధికారులకు , గ్రామ ప్రజలకు తెలియజేశారు ,
మొదలుకొని ఎవరు నాటుసార విషయంలో దొరికిన(6)నెలలపాటుబెయిల్ఉండదుమరియు1,50,000/- వరకు బైండోవర్ కేసు కింద జరిమానా కట్టవలసి ఉంటుంది అని తెలియజేశారు ...
నాటు సారా వాల్ల వేములపల్లి గ్రామానికి చెడ్డ పేరు వస్తుంది కావున ఈ సారా విక్రయించే వారు దయచేసి ఇకనుండి ఈ ఉత్పత్తుల ఆపేసి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి మీ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుచున్నాము!
ఇంత చెప్పినా సరే సారావిక్రయాలు ఆపకపోతే గ్రామపంచాయతీ నుండి కూడా మరింత దాడులు జరిపేవిధంగా చర్యలు ఉంటాయని తెలియజేయడం




జరుగుతుంది
సారా విక్రయించే వారికి గ్రామ పంచాయితీ నుండి సాల్వెంస్ సర్టిఫికెట్ ఇవ్వబడవు అని కూడా తెలియపరచినారు!
లింగపాలెం మండలం వేములపల్లి గ్రామము లో దాడులు నిర్వహించగా , పాత నాటు సారాయి కేసులలో నిందితుడు గా ఉన్న బోయిన రాజేష్ అను వ్యక్తి ను 129 బంస్ చట్టం ప్రకారం మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ తహసీల్దార్ లింగపాలెం వారి ఎదుట హాజరు పరచగా , తహసీల్దార్ వారు బైండ్ ఓవర్ బాండ్ విధించినారు!

# శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

లక్కిరెడ్డిపల్లి మండలం కస్తూరి కస్తూరి రాజు గారి పల్లిగ్రామపంచాయతీదేవలంపల్లిలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవంలో రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల ఇంచార్జ్ యనుమల మదన్ మోహన్ పాల్గొన్నారు.
వేద పండితుడు పూర్ణ కుబం తో వేదమంత్రాలూ తో స్వాగతం పలికి స్వామి వారి దర్శనతారం తీర్థ ప్రసాదాలు అందించారు.
మండిపల్లిలక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చెన్నకేశవ స్వామివారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడి



ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడి ఆశీస్సులుఎల్లవేళలాప్రజలపైఉండిఆయురారోగ్యాల తో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని తెలిపారు .
ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ యనుమల



మదన్ మోహన్ తో పాటు పాపయ్య, సిద్ధక వెంకట్రాంరెడ్డి,జనార్ధన్రెడ్డి,దేవానందరెడ్డి, మండ్లరామాంజనేయులు,యోగంజనేయులుగ్రామప్రజలు,భక్తులు పాల్గున్నారు.

# సబ్సిడీ ఉలవలను సద్వినియం చేసుకోండి.. యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ నవంబర్ 13**

రబి సీజన్ కొరకు లక్కిరెడ్డిపల్లి మండల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 300 టన్నులు ఉలవలను 80 శాతం సబ్సిడీ రూపంలో ప్రవేశపెట్టిందని కావున రైతులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మండల ఇన్చార్జి యనమల మదన్మోహన్ తెలిపారు. గురువారం నాడు దపెపల్లి గ్రామం ఆర్ బి కే యందు సబ్సిడీ వులవలను అర్హులైన రైతులకు పంపిణీ చేశారు.ఉలవలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాలు ఆర్బికే కార్యాలయం ముందు చూపించి ఉలవలను సబ్సిడీ రూపంలో పొందాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని కూటమి ప్రభుత్వంలో రైతులకు అనేక పథకాలుసబ్సిడీరూపంలో ప్రవేశపెట్టిందని తెలిపారు. రవి సీజన్ కొరకు రాష్ట్రంలోనే మొదటిసారిగా ఉలవలునులక్కిరెడ్డిపల్లిమండలానికికేటాయించినందు కు గాను రాష్ట్ర రవాణా, యువజన & క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సోదరులు లక్కిరెడ్డిపల్లి మండలం లో ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకొని చెరువులకి,కుంటలకి వెలుగుల్లు ప్రాజెక్టు ద్వారా నీరు వదిలి రైతులు ఎలాంటి నీటి సమస్య లేకుండా చేశారని తెలిపారు. మండలంలో రైతులకి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి సోదరుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్ బి కే సిబ్బందితోపాటు కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గోవింద వెంకటేశు, చిన్న గంగయ్య, సర్పంచ్ కేశవలు, లక్ష్మీనారాయణ ఉమా, కావలి ఆంజనేయులు, కాల్వ ఆనంద, రెడ్డి యాదవ్,ఓబులేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర మేకల దొంగల ముఠా అరెస్ట్.

- ఐదుగురు దొంగలు పట్టుబడి - ముగ్గురు పరారీలో
- 36 లక్షల విలువైన కార్లు, నగదు స్వాధీనం
- పగటి పూట రెక్కీ - రాత్రి మేకల దొంగతనాలు





చింతపల్లి, నవంబర్ 13 (జనసముద్రం న్యూస్)

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మేకల, గొర్రెల దొంగతనాలపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక బృందాలు నిఘా ఉంచగా, చింతపల్లి పోలీసులు గురువారం తెల్లవారుజామున మేకల దొంగల ముఠాను పట్టుకున్నారు.

గురువారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో చింతపల్లి ఎక్స్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు జరుగుతుండగా, స్కార్పియో కారు (AP 37BZ 5666) పోలీసులు చూడగానే పారిపోవడానికి ప్రయత్నించింది. అప్రమత్తమైన పోలీసులు వెంటనే వాహనాన్ని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో ముగ్గురు మగవారు, ఇద్దరు మహిళలు ఉన్నట్లు గుర్తించారు. ఫింగర్ ప్రింట్ స్కానర్ ద్వారా వారి వివరాలు చెక్ చేయగా, గతంలో పలు మేకల దొంగతనాల కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తేలింది. అరెస్ట్ నిందితులు అమ్మలూరి విజయ ప్రసాద్ ,దాసర్ల వినోద్ కుమార్, గుంజ కార్తీక్ ఏ చిన్న,సంపంగి శారద,అమ్మలూరి నందిని ఏ బేబీ వీళ్ళందరూ నల్గొండ రూరల్, కనగల్, చండూర్, విజయపురి, నార్కట్పల్లి, నల్గొండ 2 టౌన్, మర్రిగూడ, దేవరకొండ, శాలిగౌరారం, నాంపల్లి, మునుగోడు, చింతపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన పలు మేకల దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. వీళ్ళంతా గతంలో జైలుకు వెళ్లిన వచ్చిన తర్వాత కూడా ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి నేరాలకు పాల్పడాలని నిర్ణయించి, పగటి పూట ప్రాంతాలపై రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో ఖరీదైన కార్లలో వచ్చి మేకలను కార్లలో ఎక్కించి దొంగతనాలు చేస్తూ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

దొంగిలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకునేవారనివిచారణలోబయటపడింది. నిందితుల వద్ద నుండి రూ. 1.20 లక్షల నగదు, రూ. 36 లక్షల విలువైన మూడు ఖరీదైన కార్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో మరో ఇద్దరు సభ్యులు సంపంగి వెంకటేష్, శబరిష్ పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయని పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన నాంపల్లి సిఐ రాజు, చింతపల్లి ఎస్సై రామ్మూర్తి, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సైదులు, కానిస్టేబుల్స్ చరణ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయ్, హెూంగార్డ్ శేఖర్ లను దేవరకొండ ఏఎస్పీ ప్రశంసించి, వారికి రివార్డులు అందజేశారు.

## ఒంటరి మహిళ లు & వితంతు మహిళలకు స్వశక్తితో జీవించుటకు

## ఐ టి సి బంగారు భవిష్యత్తు ఎన్జీవో సంస్థ అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు.









జనసముద్రం న్యూస్ నవంబర్ 13
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

ఒంటరి మహిళ మరియు వితంతు మహిళలకు స్వశక్తితో జీవించడానికి వ్యాపారంపరంగా చేయూత అందించివారుఆర్థికంగా నిలదొక్కుకొని కుటుంబాన్ని పోషించుకోవడానికి అలాగే సమాజంలో మంచి గుర్తింపు తేవడం కోసం ఐ టి సి బంగారు భవిష్యత్తు ఎన్జీవో సంస్థ తోడ్పాటు అందించడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

గురువారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన ఐటీసీ బంగారు భవిష్యత్తు అతి నిరుపేద మహిళలకు సహాయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపాల్గొని,ఐటీడీఏయూనిట్ అధికారులు ఐ టి సి సంస్థ అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పివో మాట్లాడుతూ ఐటిసి వారు నిర్వహిస్తున్న బంగారు భవిష్యత్తు అది నిరుపేద సహాయ కార్యక్రమం నిరుపేద మహిళలను గుర్తించి వారికి అనేక రంగాలలో శిక్షణ ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పలు రకాల కార్యక్రమాలను నిర్వహించిఆర్థికంగామెరుగుపరిచేందుకుతోడ్పడుతున్న ఐ టి సి సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. భర్త లేని కుటుంబాల మహిళలకు వారి రెక్కల పై వారు నిలబడే భరోసా ఐటిసి సంస్థ వారు కల్పించారని అన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు, పేదలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడం, పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా పరంగా సహకారం అందించడం అలాగే పై చదువులు చదవడానికి ఆర్థికంగా తోడ్పాటు అందించి వారి భవిష్యత్తుకు చేదోడు వాదోడుగా ఉండి జీవితంలో స్థిరపడేలా ఐటిసి సంస్థ వారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. దానిలో భాగంగా ఐటీసీ బంగారు భవిష్యత్తు బంధన్ స్వచ్ఛంద సంస్థ అతి నిరుపేదలైన మహిళలకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయల విలువ గల సామాన్లు మొత్తం 40 మందికి ఐదు లక్షల 20వేల వ్యయంతో కుట్టు మిషన్లు, కిరాణా వస్తువులు, బట్టల తోపుడు బండ్లు అందించి వారు అమ్మకాలు జరుపుకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించడం వలనఆర్థికంగా నిలదొక్కుకుంటారని, నిరుద్యోగులైన మహిళలకు ప్రథమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వృత్తి నైపుణ్యాలలో మెలుకువలు అందించి బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్ ట్రైనింగ్ శిక్షణలు అందించి వారికి కావలసిన మెటీరియల్ అందిస్తున్నందున వారి గ్రామాలలోనే జనాభా అధికంగా ఉన్న ప్రదేశాలలో షాపులు పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చని మహిళలకు సూచించారు. బైఫ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన పశు సఖి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గొర్రెలు, మేకల పెంపకం చేస్తూ లబ్ధి పొందుతున్న మహిళలను వాటి విధివిధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఐటీసీ బంగారు భవిష్యత్తు ద్వారా చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో నిరుపేదలైన మహిళలు భాగస్వాములై వాటిని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు.

అనంతరం మహిళలకు బట్టల తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, కిరాణా వస్తువులు, బ్యూటీషియన్, ఎలక్ట్రీషియన్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థినిలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఐ టి సి పీఎస్పీడీ డిప్యూటీ జనరల్ మేనేజర్ చంగల్ రావు, ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్, బంధన్, ప్రథమ్, బైఫ్ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, మహిళలు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఐ టి సి లాంటి సంస్థలు ఒంటరిమహిళలకు, వితంతు మహిళలకు అనేక రూపాలలో సహాయం అందిస్తున్నప్పటికీ భద్రాచలంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేని మహిళలు ఉన్నారని, ప్రభుత్వా నికి దరఖాస్తు చేసుకున్న ఇంకా కొద్దిమందికి రేషన్ కార్డు ఆధార్ కార్డు లభించక ప్రభుత్వ పథకాలు అందుకునేఅవకాశాలులేకఇబ్బందులుపడుతున్నారని అటువంటి వారికి కూడా ఆధార్ కార్డ్, రేషన్ కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు సహాయపడాలని మహిళలు కోరుతున్నారు.

## కరీంనగర్ ఆర్ ఎల్ డి జిల్లా అధ్యక్షుడిగా బియ్యాల కృష్ణ యాదవ్




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా నవంబర్13

రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా బియ్యాల కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ (మాజీ ఎమ్మెల్సీ) కృష్ణ యాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ..

పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జయంత్ చౌదరి నాయకత్వంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీని జిల్లా స్థాయిలో బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ సిబ్బందికి కనీస రోడ్డు నియమ నిబంధనలు తెలియడం లేదా.?

## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ప్రాంత ప్రజలు విజ్ఞప్తి.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 13



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది కనీస రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డుపైనే ట్రాక్టర్లను నిలిపి చెట్లకు నీళ్లు పోయడం గాని డివైడర్ మధ్యలో చెట్లకు మట్టి వేయడం గాని చేస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం అక్షయ సాయి అనే డిగ్రీ విద్యార్థి మున్సిపల్ నిర్లక్ష్యంతో టాక్టర్ రోడ్డు మధ్యలో నిలిపి విధులు నిర్వహిస్తుండగా తన బైకు అదుపుతప్పి రోడ్డు మధ్యలో మున్సిపల్ ట్రాక్టర్ నిలిపి ఉండడం వల్ల దానికి ఢీకొని మరణించడం జరిగింది. అయినా కూడా మున్సిపల్ సిబ్బందికి కనీస రోడ్డు నియమ నిబంధనలు తెలియడం లేదా.? ఒక నిండు ప్రాణం పోయినా కూడా కనీసం బాధ్యత లేకుండా మళ్లీ అలాగే రోడ్డు మధ్యలో ట్రాక్టర్ను ఆపి పనిచేస్తున్నందుకు ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. కనీసం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అయినా తన సిబ్బందికి నియమ నిబంధనలు సూచించి విధులు సక్రమంగా జరపాలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అలాగే ఇలాంటి సంఘటనలు మళ్లీ రిపీట్ కాకుండా చూసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తలుపుల మండలంలో కృష్ణా జలాలతో మరో చెరువు మరవ పులిగుండ్లపల్లి చెరువు





సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం
తలుపుల మండలం జనసముద్రం న్యూస్ నవంబర్ 13

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవతో మరియు కృషి ఫలితంగా హంద్రీనీవా కాలువ ద్వారా తరలివచ్చిన కృష్ణా జలాలతో పులిగుండ్లపల్లి చెరువు మరవ పారుతోంది. తొలుత కొండారెడ్డి చెరువు నిండడంతో,ఆ నీరు వంకల ద్వారా కొత్త చెరువు కు చేరి ఆ చెరువు కూడా నిండి మరవ పోయింది ఇప్పుడు పులిగుండ్లపల్లి చెరువు కూడా నిండి మరవ పారడంతో పులిగుండ్లపల్లి, ఓబులరెడ్డి పల్లి,గరికపల్లి,రాజనాలవాండ్లపల్లి గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుస్తీ పోటీల్లో సత్తాచాటిన కొయ్యూరు ఎపిటీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు.

కొయ్యూరు,జనసముద్రం న్యూస్.నవంబర్, తేది 13



అల్లూరి జిల్లా,కొయ్యూరు ఎపిటీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల(బాలురు)విద్యార్థులు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజయవాడలో నవంబర్ 28న జరిగిన అండర్-19,అండర్-17 విభాగాల కుస్తీ పోటీల్లో కళాశాల విద్యార్థులు పతకాలు సాధించి కళాశాలకు గౌరవం తీసుకువచ్చారు. ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సిహెచ్. కార్తీక్, ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థి జి. దుర్గ ప్రసాద్ బంగారు పథకాలు గెలుచుకోగా. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కె. జయరాం,కె. రామదాసులు రజత పథకాలు సాధించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. లక్ష్మణుడు,వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్. అచ్చన్న, పీడీ ఉదయ్,బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు. పతకాలు సాధించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మానుకొండ కళ్యాణ మండపం నందు ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామస్థాయి, మండల స్థాయి అధ్యక్షులు






జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 13:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామస్థాయి, మండల స్థాయి అధ్యక్షుల ప్రమాణ స్వీకారా మహెూత్సవం మాచర్ల పట్టణంలోని మానకొండ కళ్యాణమండపం లో జరిగింది.

ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూత్, యూనిట్ ఇన్చార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, గ్రామస్థాయి, మండల స్థాయి అధ్యక్షులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల, గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్,బూత్ ఇంఛార్జ్ లచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 13







పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని మానుకొండ కళ్యాణ మండపంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల/గ్రామ కమిటీలు,క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్ ల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని, కమిటీల సభ్యులతో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పదవీ బాధ్యతల ప్రమాణస్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర బీసీ సంఘ కార్పోరేషన్ డైరెక్టర్,మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, రాయంకుల కృష్ణ (వెల్దుర్తి మండలం), పంగులూరు అంజయ్య, పంగులూరు పుల్లయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్, మేకల దాస్, సాతులూరి కుమార్, అనురాధ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మహిళ అదృశ్యం పై కేసు నమోదు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:13 నవంబర్

తేది: 13- 11- 2025 రోజున ఫిర్యాది కాల్వ అభిలాష్ భర్త: శ్రీధర్ వయసు 22 సంవత్సరాలు గ్రామం: జమ్మికుంట అను అతడు జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి వచ్చి తమ తండ్రి కాల్వ శ్రీధర్ ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోగా తమ తల్లి కాల్వ సుమలత జమ్మికుంటలో కిరాణం షాపు నడుపుకుంటూ జీవిస్తూ ఉంది.

గత ఆరు నెలలుగా కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఉండి అదే విషయం మనసులో పెట్టుకొని తేది: 13- 11- 2025 రోజున ఉదయం 4:30 గంటలకి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందని ఎంత వెతికిన తన ఆచూకీ దొరకడం లేదని తెలుపగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ.తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram